
జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక


TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 345 పేజిలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం - 20 - మే - 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


### ఆ నలుగురిని కలిపి

# విచారించాలి




- వారం రోజుల కస్టడీకి సిట్ పిటిషన్
- మరోవైపు కేసిరెడ్డి వాంగ్మూలం రికార్డ్ చేసేందుకు
- అనుమతివ్వాలని ఈడీ పిటిషన్
- దీనిపై విచారణ వాయిదా
- లిక్కర్ స్కామ్ కేసులో ఏ-1గా కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి

## విశాఖ డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా




- హాజరుకాని నేతలపై లోకేశ్ ఆగ్రహం
- డిప్యూటీ మేయర్ పదవి జనసేనకు కేటాయింపు
- ఎన్నికకు పూర్తి స్థాయిలో హాజరు కాని టీడీపీ కార్పొరేటర్లు...!
- చర్యలు తీసుకోవడానికి వెనుకాడవద్దన్న లోకేశ్

### ప్రభుత్వ పథకాలు, పౌరసేవల పై

# ఆకస్మిక తనిఖీలు !

- సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం
- ఏపీ సీఎం చంద్రబాబు రాష్ట్రాభివృద్ధి పై ప్రత్యేక దృష్టి
- ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు
- రేషన్, దీపం-2, ఆర్టీసీ, పంచాయతీ సేవలపై అభిప్రాయాలను పరిశీలన
- ప్రజా అభివృద్ధే లక్ష్యంగా అధికారులు చర్యలు తీసుకోవాలి



ఏపీ సీఎం చంద్రబాబు రాష్ట్రాభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ క్రమంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ తరుణంలో ఏపీలో అమలవుతున్న ప్రభుత్వ పథకాల అమలు పై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు రేషన్, దీపం-2, ఆర్టీసీ, పంచాయతీ సేవలపై అభిప్రాయాలను పరిశీలించారు. ప్రభుత్వ పథకాలు, పౌరసేవల పై జూన్ 12 తర్వాత ఆకస్మిక తనిఖీలు ఉంటుందని సీఎం సూచించారు.కూటమి ప్రభుత్వం అందించే సేవల పట్ల రాష్ట్ర ప్రజలు సంతృప్తి వ్యక్తం చేయాలని అన్నారు. ప్రజా అభివృద్ధే లక్ష్యంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం అని తెలిపారు. సౌకర్యాలు, సదుపాయాలు ఇంకా అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. - మిగతా 2 లో

# రైల్వే శాఖ కొత్త యాప్ 'స్వరైల్'




- దాదాపు అన్ని రైల్వే సేవలు ఒకే యాప్‌లో
- ఆధునిక ఇంటర్‌ఫేస్‌తో సులభ వినియోగం
- టికెట్ బుకింగ్, పీఎన్ఆర్, ఫుడ్ ఆర్డర్ సౌకర్యం
- లగేజ్ పంపేందుకు 'లార్జ్ c షిప్‌మెంట్' ప్రత్యేక ఫీచర్
- ప్రస్తుతం గూగుల్, ఆపిల్ స్టోర్‌లలో బీటా వెర్షన్ అందుబాటులో!

### బంగాళాఖాతంలో

# శక్తి తుపాను




- ఏపీ, తెలంగాణకు బిగ్ వెదర్ అలర్ట్
- వారంరోజుల పాటు ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు
- వాతావరణ శాఖ అంచనా
- దక్షిణ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తమిళనాడు నుంచి ఆంధ్రప్రదేశ్ వైపు

### భారత్ ఎన్ని విమానాలు కోల్పోయింది...

# దేశానికి నిజం తెలియాలి

- జైశంకర్ మౌనంపై రాహుల్ ప్రశ్నలు
- 'ఆపరేషన్ సిందూర్' వ్యవహారంపై రాహుల్ ప్రశ్నల వర్షం
- జైశంకర్ పై మరోసారి విమర్శలు
- ఇది తప్పిదం కాదు నేరం
- రాహుల్ వ్యాఖ్యలకు మాణకం ఠాగూర్ మద్దతు



'ఆపరేషన్ సిందూర్' వివరాల బహిర్గతంపై కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి విమర్శలు గుప్పించారు. 'ఆపరేషన్ సింధూర్' సమయంలో భారత వైమానిక దళం ఎన్ని విమానాలను కోల్పోయిందో చెప్పాలని డిమాండ్ చేశారు. జైశంకర్ ఈ విషయంపై మౌనంగా ఉన్నారని ఆరోపిస్తూ పలు ప్రశ్నలు సంధించారు."విదేశాంగ మంత్రి జైశంకర్ వహించడం కేవలం సమాచారాన్ని వెల్లడించకపోవడం మాత్రమే కాదు. అదొక విపత్కర పరిణామం. మరోసారి అడుగుతున్నాను. పాకిస్థాన్ పై దాడుల గురించి ఆ దేశానికి ముందే తెలియడం వల్ల ఎన్ని భారతీయ విమానాలను కోల్పోయాం ఇది తప్పిదం కాదు. నేరం. దేశానికి నిజం తెలియాలి." అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. దీనికి జైశంకర్ గతంలో మాట్లాడిన వీడియోను జోడించారు.

**రాహుల్ వ్యాఖ్యలకు మాణకం ఠాగూర్ మద్దతు** - మిగతా 2 లో

# పాలన చేతకాదన్నారు.. ఇప్పుడేమైంది?

- పాలమూరు ప్రజలు కట్టిన ప్రాజెక్టులు నేడు దేశానికి వెన్నెముకగా ఉన్నాయి
- పాలమూరు బిడ్డనని చెప్పుకోవడం నాకెంతో గర్వకారణం
- "ఇందిర సౌర గిరి జల వికాసం" పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సన్నాలకు కూడా బోనస్ ఇచ్చి రైతులను ప్రోత్సహించిన ప్రభుత్వం తమది
- పన్నుల సేకరణలో కూడా తెలంగాణ ప్రథమ స్థానం



సన్నాలకు కూడా బోనస్ ఇచ్చి రైతులను ప్రోత్సహించిన ప్రభుత్వం తమదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇవాళ నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో "ఇందిర సౌర గిరి జల వికాసం" పథకాన్ని ప్రారంభించిన రేవంత్ రెడ్డి అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడారు."పాలమూరు బిడ్డనని చెప్పుకోవడం నాకెంతో గర్వకారణం. పాలమూరు వాసులకు పాలన చేతకాదన్నారు. ఇప్పుడు పన్నుల సేకరణలో కూడా తెలంగాణ ప్రథమ స్థానంలో - మిగతా 2 లో

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# వజ్రం లాంటోడు



- దేశంలోనే గొప్ప కార్యక్రమం "ఇందిర సౌర గిరి జల వికాసం పథకం"
- ముఖ్యమంత్రి రేవంత్ హృదయ అంతరాల్లోంచి ఈ పథకం ఉద్భవించిం
- ప్రభుత్వంలో భాగం అవ్వడం వల్ల నా జన్మ ధన్యమైందని ఎమోషనల్
- అటవీ సంపద ఫలాలు పూర్తిగా గిరిజనులకే దక్కాలి
- ఉప ముఖ్యమంత్రి భట్టి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఇందిర సౌర గిరి జల వికాసం పథకాన్ని నాగర్‌కర్నూల్ జిల్లా మన్ననూరు ఐటీడీఏ పరిధిలోని అమ్రాబాద్ మండలం మాచారంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. దేశంలోనే గొప్ప కార్యక్రమం "ఇందిర సౌర గిరి జల వికాసం పథకం" అని అన్నారు. జల్, జంగల్, జమీన్, భూమి కోసం, భుక్తి కోసం పోరాటం వంటి నినాదాలను చట్టంగా మారుస్తున్న ఈ - మిగతా 2 లో

# మొదటిపేజీ తరువాయి

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వజ్రం లాంటోడు



ప్రభుత్వంలో భాగం అవ్వడం వల్ల నా జన్మ ధన్యమైందని ఎమోషనల్ అయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వజ్రం లాంటోడని.. ఆయన హృదయ అంతరాల్లోంచి ఈ పథకం ఉద్భవించిందని భట్టి విక్రమార్క చెప్పారు. భూమి కోసం ఈ గడ్డపై పోరాటాలు జరిగాయని భట్టి విక్రమార్క గుర్తుచేశారు. ఈ రోజు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది అని అన్నారు. అటవీ సంపద ఫలాలు పూర్తిగా గిరిజనులకే దక్కాలని చెప్పారు. నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజన కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని, భూములే కాదు వాటిని చదును చేసేందుకు నిధులు ఇస్తున్నామని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రతి పైసా ప్రజలకే ఖర్చు చేస్తోందని, నిత్యం ప్రజల కోసం ఈ ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు. గిరిజనులు ఆత్మగౌరవంతో బతకాలనే ఈ కార్యక్రమం తెచ్చామని, తమపై చేసే అనవసర విమర్శలను కుట్రలగానే చూస్తామని అన్నారు. సంపద సృష్టిస్తాం.. సృష్టించిన సంపద పేదలకు పంచుతాం.. ఇదే తమ నినాదమని భట్టి చెప్పారు.

## ఆ నలుగురిని కలిపి విచారించాలి




ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో సిట్ దూకుడు పెంచింది. విజయవాడ ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. లిక్కర్ స్కామ్ కేసులో నిందితులైన ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, గోవిందప్పను వారం రోజుల కస్టడీకి ఇవ్వాలని ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు సిట్ అధికారులు. ఆ నలుగురిని కలిపి విచారించాల్సిన అవసరముందని పిటిషన్ లో పేర్కొన్నారు. ఈ పిటిషన్ పై ఏసీబీ కోర్టు రేపు విచారణ జరిపే అవకాశం ఉంది. మరోవైపు కేసిరెడ్డి వాంగ్మూలం రికార్డ్ చేసేందుకు అనుమతివ్వాలని ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్(ఈడీ) పిటిషన్ వేసింది. దీనిపై విచారణ రేపటికి వాయిదా పడింది. ఏపీలో సంచలనం రేపిన లిక్కర్ స్కామ్ కేసులో కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఏ-1గా ఉన్నారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణ మోహన్ రెడ్డి, భారతి సిమెంట్స్ డైరెక్టర్ బాలాజీ గోవిందప్ప నిందితులుగా ఉన్నారు. మద్యం ముడుపులు, కమిషన్ వ్యవహారంలో ఈ నలుగురికి తెలిసి కొన్ని విషయాలు జరిగాయని సిట్ అధికారులు చెబుతున్నారు. అందుకే, ఆ నలుగురిని కలిపి విచారించాల్సిన అవసరం ఉందంటున్నారు. అప్పుడే ఈ కేసులో దర్యాప్తునకు అవకాశం ఉంటుందన్నారు. నలుగురు కీలక నిందితుల కస్టడీ పిటిషన్‌పై కోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. మరోవైపు కేసిరెడ్డి వాంగ్మూలం రికార్డ్ చేసేందుకు అనుమతి ఇవ్వాలని విజయవాడ కోర్టులో మూడు రోజుల క్రితం పిటిషన్ వేసింది ఈడీ. ఈ పిటిషన్ ఇవాళ ఏసీబీ కోర్టులో విచారణకు వచ్చింది. కేసిరెడ్డి వాంగ్మూలం రికార్డ్ చేసేందుకు అనుమతివ్వాలని ఈడీ తరపు న్యాయవాదులు కోరారు. కాగా, విచారణను ఏసీబీ కోర్టు రేపటికి వాయిదా వేసింది.

## విశాఖ డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) డిప్యూటీ మేయర్ ఎన్నిక అనూహ్యంగా వాయిదా పడటం అధికార తెలుగుదేశం పార్టీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కార్పొరేటర్లు తగినంత సంఖ్యలో హాజరుకాకపోవడమే దీనికి కారణం. ఈ పరిణామంపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు జరగాల్సిన జీవీఎంసీ డిప్యూటీ మేయర్ ఎన్నికకు మొత్తం 74 మంది సభ్యులకు గాను కేవలం 54 మందే హాజరయ్యారు. ఎన్నిక నిర్వహణకు కనీసం 56 మంది సభ్యుల కోరం అవసరం కాగా, ఇద్దరు సభ్యుల కొరత ఏర్పడింది. దీంతో అధికారులు ఎన్నికను రేపటికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే కౌన్సిల్ సభ్యులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టమైన ఆదేశాలు జారీ అయినప్పటికీ, పలువురు గైర్హాజరు కావడం గమనార్హం. ఈ పరిణామాలపై టీడీపీ అధిష్ఠానం సీరియస్‌గా దృష్టి సారించింది. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, ఈ ఎన్నికకు గైర్హాజరైన కార్పొరేటర్లకు తక్షణమే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని రాష్ట్ర నాయకత్వాన్ని ఆదేశించినట్లు సమాచారం. కొందరిపై కఠిన చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడవద్దని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన కీలక సూచనలు చేసినట్లు తెలిసింది. ఈ పరిణామాలపై ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ... జీవీఎంసీలో తమకు కావాల్సినంత సంఖ్యాబలం ఉందని తెలిపారు. "డిప్యూటీ మేయర్ అభ్యర్థి ఎంపిక విషయంలో నిర్ణయం తీసుకోవడంలో కొంత ఆలస్యం జరిగిన మాట వాస్తవమే. గత రాత్రి 11 గంటలకు ఆ పదవిని జనసేన పార్టీకి కేటాయించాలని నిర్ణయించాం" అని పల్లా తెలిపారు. టీడీపీలో కూడా ఆ పదవిని ఆశించేవారు ఉన్నారని ఆయన గుర్తుచేశారు. ఎన్నిక వాయిదా పడటానికి సమన్వయ లోపం కూడా ఒక కారణమని, అందుకే ఈ ఇబ్బంది తలెత్తిందని ఆయన అంగీకరించారు. జీవీఎంసీ కౌన్సిల్‌కు సభ్యులంతా హాజరవుతారని, దీనికి తాను పూర్తి బాధ్యత వహిస్తానని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. రేపు జరగనున్న ఎన్నికకు సభ్యులందరూ హాజరై, డిప్యూటీ మేయర్ ఎన్నిక ప్రశాంతంగా ముగిసేలా చూడాలని పార్టీ శ్రేణులకు అధిష్ఠానం నుంచి గట్టి ఆదేశాలు అందినట్లు తెలుస్తోంది. ఈ పరిణామం విశాఖ రాజకీయాల్లో కొంత అలజడి సృష్టించింది.

## జూన్ 12 తర్వాత ఆకస్మిక తనిఖీలు

దీపం-2 పథకం లబ్ధిదారులకు ఒకేసారి 3 సిలిండర్ల సొమ్ము ఇచ్చే అంశంపై సీఎం పరిశీలించనున్నట్లు తెలుస్తోంది. డేటా అనలటిక్స్‌కు అన్ని శాఖల్లో అత్యంత ప్రాధన్యమివ్వాలని అధికారులకు సీఎం చంద్రబాబు మార్గనిర్దేశం చేశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశంలో వెల్లడించారు.

## ఉపాధ్యాయ సంఘాలతో ప్రభుత్వం చర్చలు..



ఏపీలోని ఉపాధ్యాయ సంఘాలు ఉద్యమానికి సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వారితో చర్చలు జరిపి సమస్యను సద్దుమణిగించేందుకు ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో విద్యాశాఖ కమిషనర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఐక్యవేదికతో ప్రభుత్వం చర్చలు సాగిస్తోంది. అయితే ఉపాధ్యాయ సంఘాలు ప్రతిపాధించిన పలు డిమాండ్లకు ప్రభుత్వం అంగీకరి చినప్పటికీ..కొన్ని అంశాల్లో మాత్రం ఇంకా స్పష్టత రానట్టు తెలుస్తోంది. ముఖ్యంగా ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వం ముందు 15 డిమాండ్లను ఉంచినట్టు తెలుస్తోంది. వాటిలో ముఖ్యంగా ఉపాధ్యాయుల బదిలీల్లో పారదర్శకత, పీఆర్‌సీ, పదోన్నతులు, స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్లు, సహా మరి కొన్ని అంశాలు ఉన్నట్టు తెలుస్తోంది. అయితే ఉపాధ్యాయ సంఘాలు పెట్టిన చాలా డిమాండ్లకు ప్రభుత్వం అంగీకరించినప్పటికీ.. ప్రధాన డిమాండ్లైన ఫౌండేషన్ స్కూల్స్ రద్దు, బదిలీల మార్గదర్శకాల్లో సవరణలు, ఇంగ్లీష్ మీడియం అమలు విషయంలో ఉపాధ్యాయ సంఘాల పట్టుపట్టాయి. హై స్కూల్ లలో 45 మంది విద్యార్థులు దాటిన తరగతులకు రెండో సెక్షన్ పెట్టే అశంతో పాటు సమాంతర మాధ్యమంగా తెలుగు మీడియంలో కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ మూడు అంశాలపై ప్రభుత్వం సానుకూల వైఖరి ప్రకటించాల్సిందే అని ఉపాధ్యాయ సంఘాలు పట్టుబట్టాయి. ఈ మూడు అంశాలపై నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నందున తమకు నేరుగా మంత్రి నారా లోకేష్ తో సమావేశం ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ప్రభుత్వాన్ని కోరుతుంది.

# భారత్ ఎన్ని విమానాలు కోల్పోయింది దేశానికి నిజం తెలియాలి

మొదటిపేజీ తరువాయి



మరోవైపు, రాహుల్ గాంధీ వ్యాఖ్యలను కాంగ్రెస్ ఎంపీ మాణకం ఠాగూర్ సమర్థించారు. "2025 మే 17న ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఒక నిర్దిష్టమైన ప్రశ్నను అడిగారు. పాక్ కు భారత్ చేసే దాడుల గురించి ముందుగానే తెలుసు కాబట్టి మనం ఎన్ని భారతీయ విమానాలను కోల్పోయాం? ఏ పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలోనైనా ప్రతిపక్షాలు జాతీయ భద్రత విషయాలను లేవనెత్తినప్పుడు మంత్రులు స్పందించాల్సిన బాధ్యత ఉంటుంది. అయినప్పటికీ విదేశాంగ మంత్రి జైశంకర్ మౌనంగా ఉన్నారు. ఈ నిశ్శబ్దం తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతుంది. పాక్ కు ఆపరేషన్ సిందూర్ గురించి ముందుగానే ఎందుకు సమాచారం ఇచ్చారు ఈ కార్యాచరణ గోప్యత ఉల్లంఘనకు ఎవరు అధికారం ఇచ్చారు? దీని కారణంగా మన సాయుధ దళాలు ఎలాంటి పరిణామాలను ఎదుర్కొన్నాయి? ఇది దౌత్యపరమైన విషయం కాదు. శత్రువుకు ముందస్తు సమాచారం ఇవ్వడం నేరం. దేశానికి నిజం తెలియాలి" అని మాణికం ఠాకూర్ ఎక్స్?లో పోస్ట్ చేశారు.

**గతంలోనూ ఆరోపణలు**

పాక్ ఉగ్రవాద వ్యవస్థలపై గురిపెట్టిన విషయాన్ని ఆపరేషన్ సిందూర్ మొదలుపెట్టడానికి ముందే కేంద్ర సర్కారు ఆ దేశానికి చెప్పి తప్పు చేసిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ శనివారం విమర్శించారు. పాక్‌పై దాడి గురించి ఆ దేశానికి ముందే సమాచారం ఇవ్వడం నేరమని ఆరోపించారు. దాడుల గురించి పాక్?కు ముందే సమాచారం ఇచ్చినట్లు విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ బహిరంగంగా అంగీకరించారని చెప్పారు. వారికి అలా వెల్లడించడానికి ఎవరు అధికారం ఇచ్చారని, దాని ఫలితంగా ఈ ఆపరేషన్లో భారత వాయుసేన ఎన్ని విమానాలు కోల్పోయిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రశ్నల వర్షం కురిపించారు. దీనికి జైశంకర్ వ్యాఖ్యల వీడియోను జోడించారు.

**ఆ వీడియోలో జైశంకర్ ఏమన్నారంటే?**

ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేయడానికి ముందు పాక్ కు సమాచారం ఇచ్చినట్లు జైశంకర్ చెప్పినట్లు వీడియోలో ఉంది. "ఆపరేషన్ ప్రారంభంలో తాము పాక్ కు ఒక సందేశాన్ని పంపించాం. పాక్ ఉగ్రవాద స్థావరాలపై దాడి చేస్తున్నామని, పాక్ సైనిక స్థావరాలపై కాదని చెప్పాం. ఈ దాడుల్లో జోక్యం చేసుకోకుండా పాక్ ఆర్మీ బయట నిలబడే అవకాశం ఉంది. ఆ మంచి సలహాను పాక్ పట్టించుకోలేదు" అని జైశంకర్ వ్యాఖ్యానించారు.

**ఖండించిన విదేశాంగ శాఖ**

అయితే రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై భారత విదేశాంగ శాఖ ఇప్పటికే క్లారిటీ ఇచ్చింది. ఈ వ్యాఖ్యలు వాస్తవాలను పూర్తిగా తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని ఖండించింది. ఆపరేషన్ సిందూర్ మొదలైన తొలి దశలో చేసిన హెచ్చరికను, ఆపరేషన్‌కు ముందు చేసినట్లు ఆరోపించడం తప్పుడు వ్యాఖ్యగా పేర్కొంది.

# బంగాళాఖాతంలో శక్తి తుపాను




మొదటిపేజీ తరువాయి

దక్షిణ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తమిళనాడు నుంచి ఆంధ్రప్రదేశ్ వైపు కదులుతోంది. రానున్న రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లో ఇది తుపానుగా మారనుంది. దీనికి శక్తి తుపాను అని పేరు పెట్టారు. దీంతో ఇవాళ్టి నుంచి ఒక వారం రోజుల పాటు ఏపీ, తెలంగాణలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. వారంరోజుల పాటు ఏపీ, తెలంగాణసహా దక్షిణాది రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, పిడుగులు పడే అవకాశం కూడా ఉందని, వర్షం పడే సమయంలో చెట్ల కిందకు వెళ్లకూడదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఏపీలో ఇవాళ ఉదయం నుంచి సాయంత్రం వరకూ వాతావరణం మేఘావృతం అయ్యి ఉంటుంది. సాయంత్రం రాయలసీమ, కోస్తాంధ్ర ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. విజయనగరం, పార్వతీపురం మన్యం, ఏలూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. కర్నూలు, నంద్యాల, వైఎస్ఆర్, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. అయితే, ఆయా జిల్లాల్లో పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. తెలంగాణలో ఇవాళ అక్కడక్కడా భారీ వర్షం కురుస్తుందని ఐఎండీ తెలిపింది. సాయంత్రం 5గంటల తరువాత పశ్చిమ తెలంగాణలో వర్షం మొదలై రాతంత్రా కురిసే అవకాశం ఉంది. గద్వాల్, మహబూ నగర్, నిజామాబాద్, బెల్లంపల్లి, జగిత్యాల ఇలా కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అయితే, గాలి వేగాన్ని బట్టి వర్షం పడే ప్రాంతాలు మారే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు రాబోయే మూడు రోజుల్లో తెలంగాణలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. రాగల మూడు రోజులలో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుండి ఐదు డిగ్రీలు తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉందని పేర్కొంది.

# పాలన చేతకాదన్నారు.. ఇప్పుడేమైంది ?

మొదటిపేజీ తరువాయి



ఉంది. ఇప్పుడు తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు పేదల ఇళ్లకు వెళ్లి సన్నబియ్యం తింటున్నారు. మీరంతా సన్నబియ్యం తింటున్నారా? లేదా?" అని రేవంత్ రెడ్డి అడిగారు. నల్లమల డిక్లరేషన్‌ను ప్రకటిస్తూ.. "ఎవరో నాయకుడు వచ్చి నల్లమలను అభివృద్ధి చేయాలని అనేవారు. ఇప్పుడు నేను సీఎంగా నల్లమల నుంచి మాట్లాడుతుంటే నా గుండె ఉప్పొంగిపోతోంది. ఒకప్పుడు నల్లమల అంటే వెనుకబడిన ప్రాంతం. కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ఈ ప్రాంత రుణం తీర్చుకుంటున్నాం. నల్లమల ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచించాలి. నల్లమల ప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని సహచర మంత్రిని కోరుతున్నా. ఒకప్పుడు పోడు భూములు పోరుభూములుగా మారాయి. దేశంలో ఎన్నో ప్రాజెక్టులను పాలమూరు బిడ్డలు కట్టారు. పాలమూరు ప్రజలు కట్టిన ప్రాజెక్టులు నేడు దేశానికి వెన్నెముకగా ఉన్నాయి" అని రేవంత్ రెడ్డి చెప్పారు. "మహాలక్ష్మి పథకం ద్వారా ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం అందిస్తున్నాం. అప్పట్లో ఆడబిడ్డలు వారి అమ్మగారి ఇంటికి వెళ్లాలన్నా, అమ్మవారిని దర్శించుకోవాలన్నా ఇంటి ఆయన (భర్త) దగ్గర చెయ్యి చాపాల్సిన పరిస్థితి. ఇప్పుడు ఇంటాయన ఆఫీస్ కి పోతే అమ్మవారి దర్శనం చేసుకుని, అమ్మగారి ఇంటికి పోయి పలకరించి మళ్లీ సాయంత్రానికి ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ఇంటికి వచ్చే ఏర్పాట్లను చేశాం. ఈ 16-17 నెలల్లో దాదాపుగా 5500 కోట్ల రూపాయలు ఆడబిడ్డల ఉచిత బస్సుకు మనం ఖర్చు పెట్టాం. ఇదే కాదు ఇప్పుడు సోలార్ పంపు సెట్లు పెట్టుకున్నాం. ఇక్కడ సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాం" అని రేవంత్ రెడ్డి చెప్పారు.

# రైల్వే శాఖ కొత్త యాప్ 'స్వరైల్'

మొదటిపేజీ తరువాయి

భారతీయ రైల్వే ప్రయాణికులకు మెరుగైన, ఆధునిక సేవలను అందించే దిశగా ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సీటీసీ) ఒక కీలక ముందడుగు వేసింది. కొన్ని నెలల క్రితమే నిశ్శబ్దంగా 'స్వరైల్' పేరిట ఒక సరికొత్త రైల్వే యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ (క్రిస్) అభివృద్ధి చేసిన ఈ యాప్‌ను 'సూపర్ యాప్'గా పేర్కొంటున్నారు. ఇప్పటివరకు ఐఆర్‌సీటీసీ అందిస్తున్న దాదాపు అన్ని రకాల సేవలను ఒకే వేదికపైకి తీసుకురావడమే ఈ యాప్ ప్రత్యేకత. పాత ఐఆర్‌సీటీసీ రైల్ కనెక్ట్ యాప్‌తో పోలిస్తే ఇది ఎన్నో ఆధునిక సౌకర్యాలతో రూపుదిద్దుకుంది. ప్రస్తుతం ఈ 'స్వరైల్' యాప్ గూగుల్ ప్లే స్టోర్ మరియు ఆపిల్ యాప్ స్టోర్‌లలో డౌన్‌లోడ్ చేసుకోవడానికి సిద్ధంగా ఉంది. ఇది ఇంకా బీటా దశలోనే ఉన్నప్పటికీ, వినియోగదారులు తమ పాత ఐఆర్‌సీటీసీ రైల్ కనెక్ట్ ఖాతా వివరాలతో లాగిన్ కావచ్చు లేదా కొత్త ఖాతాను సృష్టించుకోవచ్చు. టికెట్ బుకింగ్ నుంచి ఇతర సేవల వరకు అన్నీ సులువే 'స్వరైల్' యాప్ ద్వారా రిజర్వ్, అన్ రిజర్వ్ మరియు ప్లాట్‌ఫాం టికెట్లను సులభంగా బుక్ చేసుకోవచ్చు. ఇందుకోసం ఇకపై పొడవైన క్యూలలో నిలబడాల్సిన అవసరం లేదు. రిజర్వ్ లేదా అన్ రిజర్వ్ టికెట్ బుక్ చేసుకోవాలంటే, యాప్‌లో సంబంధిత ఆప్షన్‌ను ఎంచుకుని, ప్రయాణ ప్రారంభ, గమ్యస్థాన వివరాలు, తేదీ, ప్రయాణ తరగతిని ఎంటర్ చేస్తే సరిపోతుంది. 'సెర్చ్' బటన్ నొక్కగానే, ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్‌లో మాదిరిగానే అందుబాటులో ఉన్న రైళ్ల జాబితా కనిపిస్తుంది. ఈ యాప్ కేవలం టికెట్ బుకింగ్‌కే పరిమితం కాలేదు. పాత రైల్వే యాప్‌లతో పోలిస్తే 'స్వరైల్' చాలా ఆధునిక ఇంటర్‌ఫేస్‌ను కలిగి ఉంది. దీనివల్ల వినియోగదారులు తాము కోరుకున్న సేవలను సులభంగా, తక్కువ క్లిక్స్‌తో పొందవచ్చు. చాలా బ్యాంకింగ్ యాప్‌లలో ఉన్నట్లుగానే, ఐఫోన్ యూజర్లు ఫేస్ ఐడీ ద్వారా, ఆండ్రాయిడ్ యూజర్లు ఫింగర్‌ప్రింట్ సెన్సార్ ద్వారా లాగిన్ అయ్యే సౌకర్యం కూడా ఉంది. యాప్ హోమ్ స్క్రీన్‌పై రైళ్లను వెతకడం, పీఎన్ఆర్ స్టేటస్ తనిఖీ చేసుకోవడం, మీ కోచ్ ఎక్కడుందో తెలుసుకోవడం, రైలును ట్రాక్ చేయడం, ఆహారం ఆర్డర్ చేసుకోవడం, రైల్వే అధికారుల సహాయం కోరడం, ఫీడ్‌బ్యాక్ ఇవ్వడం, టికెట్ రీఫండ్ కోసం దరఖాస్తు చేసుకోవడం వంటి అనేక ఆప్షన్లు కేవలం ఒక్క ట్యాప్‌తో అందుబాటులో ఉంటాయి. అంటే, ఇకపై వేర్వేరు యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకోవాల్సిన లేదా సంక్లిష్టమైన యూజర్ ఇంటర్‌ఫేస్‌లో ఇబ్బంది పడాల్సిన అవసరం ఉండదు. తరచూ ప్రయాణించే వారికి బుకింగ్‌లను నిర్వహించడం కష్టంగా ఉంటే, 'స్వరైల్' యాప్‌లోని 'మై బుకింగ్స్' విభాగం గత, భవిష్యత్ రైల్వే బుకింగ్‌లన్నింటినీ సులభంగా చూసుకునే వీలు కల్పిస్తుంది.

**లగేజీ పంపేందుకు ప్రత్యేక సౌకర్యం**

ఈ యాప్‌లో 'లార్జ్ షిప్‌మెంట్ సర్వీసెస్' అనే ఒక ప్రత్యేక ఫీచర్ కూడా ఉంది. దీన్ని యాక్టివేట్ చేసుకోవడానికి, యాప్ దిగువన ఉన్న మెనూ బటన్‌పై ట్యాప్ చేసి, కుడివైపు బార్‌లోని "షో/హైడ్ సర్వీసెస్" ఆప్షన్‌ను ఎంచుకుని, "లార్జ్ షిప్‌మెంట్ సర్వీసెస్" టోగుల్‌ను ఆన్ చేయాలి. ఆ తర్వాత హోమ్ ట్యాబ్‌కు వెళితే, ప్లాన్ షిప్‌మెంట్, ట్రాక్ షిప్‌మెంట్, ఫ్రైట్ కాలిక్యులేటర్, ఫ్రైట్ టెర్మినల్స్, ఫ్రైట్ రూట్స్ వంటి కొత్త ఆప్షన్లు కనిపిస్తాయి. తరచూ ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి లగేజీ పంపాల్సిన వారికి ఈ ఫీచర్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

మంగళవారం- 20 - మే - 2025

# సంపాదకీయం

## దేశవ్యాప్త జనాభా లెక్కల సేకరణలో కులగణనను చేర్చేనా..?

భారతదేశం బ్రిటిష్ వారి ఆధీనంలో ఉన్నప్పుడు 1931లో జనాభా లెక్కలతో పాటు కులాల వారీగా లెక్కలు తీశారు. 94 సంవత్సరాల అనంతరం మొదటి సారిగా భారత ప్రభుత్వం ఈసారి జనాభా లెక్కలతో పాటు కులగణను కూడా చేపడుతామని ప్రకటించింది. ఈ కులగణన "సమాజం ఆర్థికంగా, సామాజికంగా బలంగా మారుతుందని, దేశ ప్రగతికి ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగటానికి ఉపయోగపడుతుందని " కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. జనాభా గణన ఎప్పుడు జరుగుతుందనేది ఇంకా వివరాలు రాలేదు. 2021 లో జరగాల్సిన జనాభా లెక్కల సేకరణ ఇంకా జరగలేదు. ఈ లెక్కల్లో జరగబోయేది ఏమిటి..? వెనుక బడిన సమూహాలు పెరుగుతయా? విభజన మరింత పెరుగుతుందా ? బీహర్‌లో కులగణల లోచేపట్టగా, అక్కడి అట్టడుగు వర్గాలలో గతంలో ఉన్నవారికంటే ఎక్కువ ఉన్నట్లు లెక్కలు తేలితే ప్రభుత్వం వారి రిజర్వేషన్ కోటాను పెంచవచ్చు. 2024 జాతీయ ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలలో పెరుగుతున్న అసంతృప్తి ప్రతిపక్ష పార్టీలకు ఉత్తేజిత పరిచింది. కులాల ప్రస్తావన లేకుండా ఎన్నికల్లో పాల్గొన్న పార్టీలకు పార్లమెంట్ సభ్యుల సంఖ్య తగ్గిపోవడానికి ఇదొక కారణమైపోయింది. మైనారిటీలో పడిపోయారు. 2023లో చాలా రాష్ట్రాల్లో కుల సర్వేలు నిర్వహించారు. గతంలో కంటే అణగారిన కులాలలో చాలా ఎక్కువ మంది ఉన్నారని తేలింది. 2011 లో రాష్ట్రం లో ఒక కుబీల సర్వే జరిగింది. దాని పూర్తి ఫలితాలను బహిరంగ పరచలేదు. 2014 అనంతరం తెలంగాణ ప్రభుత్వం ఒక రోజు సర్వే పేరిట రాష్ట్రమంతటా సెలవుదినంగా ప్రకటించి, అందర్నీ ఇళ్లలోనే ఉండాలనే నిబంధన విధించి, ప్రభుత్వ ఉద్యోగులతోనే సమగ్ర సర్వే ఒకటి నిర్వహించింది. కానీ దాని ఫలితాన్ని బహిర్గత పరచలేదు. ఆ డాటాను దేనికి వాడుకున్నారో కూడా చెప్పలేదు. 2014 అనంతరం తెలంగాణలో మరో మూడు సర్వే లు జరిగాయి. అన్నీ సమగ్ర అన్నారు. నిజానికి అన్ని అసమగ్రమే. గణాంకాలు ఒకదానితో మరొకటి సరిపోలక వివాదాస్పదమైంది. ఇంటి పన్ను, కరెంటు బిల్లు, వాటర్ బిల్లు కచ్చితంగా అన్నీ ఇళ్ళలో వసూలు చేసే ప్రభుత్వాలు కులగణను ఆ స్థాయిలో ఎందుకు చేయలేకపోతుంది ? 12 ఏళ్లలో కొత్త రేషన్ కార్డు ఇవ్వలేకపోయారు. గతంలో ఇలాంటి సర్వే లు ప్రభుత్వ ఉద్యోగులు చేసేవారు. ఇప్పుడు అంతా ఔట్ సౌర్సింగే ఒక ప్రధాన కాంట్రాక్టర్ అతని క్రింద మరో సబ్ కాంట్రాక్టర్ వారి కింద ఎలాంటి యోగ్యత లేని పేరుకూడా సరిగ్గా రాయలేని ఏమ్యూనిరేటర్ల. సర్వేలో చాంతడంత కలెక్ట్ చేసే అంశాలు ఐదు పదుల అంశాలు పేరుకి కులగణన. సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల సర్వే. ఎమ్యూనరేటర్లు వాటిని పలకలేక, అడగలేక నాలుగు, అయిదు ప్రశ్నలతో ముగించేవారు. కొన్ని చోట్ల ఆస్తుల వివరాలు అడుగుతున్నారని జవాబు ఇవ్వలేక ఇంటి వాళ్ళు వచ్చిన వారిని తిప్పి పంపారు. ఇక ఎమ్యూనరేటర్లు ప్రతి ఇంటికి తిరగకుండా అక్కడక్కడ పని చేసుకుని వెళ్లిపోయేవారు. అందుకే ఏ సర్వే కూడా అధికారికం కాలేకపోయాయి. కులం అంటే ఎన్నికల ప్రచార అస్త్రం కాకూడదు. ఎటువంటి పక్షపాతం లేకుండా ఉండాలి. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు బాధ్యతగా చెయ్యాల్సిన సర్వే ఇది. భారతదేశంలో కుల వ్యవస్థ హిందూ గ్రంధాలలో మూలాలను కలిగి ఉంది. చారిత్రకంగా జనాభాలో సోపానక్రమంలో క్రమబద్ధీకరించబడింది. ఇది ప్రజల వృత్తులను నిర్వచించింది. వారు ఎక్కడ నివసించాలి, జన్మించిన కుటుంబ పరంగా ఎవరిని వివాహం చేసుకోవాలి, ఉమ్మడి ప్రదేశాల్లో ఏ బావిలో నీరు తాగాలి, వందల ఏళ్లుగా కోట్లాదిమంది కి ఈ కుల వ్యవస్థ జీవితాన్ని నిర్దేశిస్తుంది. విద్య నుండి ఉద్యోగావకాశాల వరకు. గ్రామాల నుండి పట్టణాల వరకు, అక్కడి నుంచి విదేశాల వరకు. అంటరానితనం దేశమంతా విస్తరించి ఉంది. 1947 స్వాతంత్రానంతరం అంటరాని తనాన్ని, కులవివక్షను రద్దుచేసి, అలా పాటించినవారిపై, క్రిమినల్ కేసులు నమోదు చేసే కఠినమైన చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చింది. 'జనాభా లెక్కల్లో కులగణనను లెక్కించకుండా నిలిపివేయాలనే నిర్ణయం కూడా, ఈ కులవివక్షను అంతం చేసే ' లక్ష్యం తోనే జరిగింది. ఉద్యోగాలలో 50 శాతం అట్టడుగు వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడం కూడా ఇందులో భాగమే. కుల వివక్ష మొదలై శతాబ్దాలు గడుస్తున్నా.. ఎందరో సంస్కర్తలు ఈ వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన, ఈ కుల జాడ్యాన్ని తగ్గించలేకపోయారు. ఇప్పుడు ఆధునిక జీవనంలో ఇంకా వెర్రి తలలు వేస్తున్నది. కులం పేరుతో కుల సంఘాలు గ్రామాలలో, బస్తిలలో పనిచేసే స్థలాల్లో, ఒక చోట ఏమిటి ప్రతి చోట ఈ కుల సంఘాలు వెలిసి.. వర్గాల మధ్య అడ్డుగోడలు పెంచుతున్నాయి. ప్రపంచంలోని 190 పైగా దేశాలలో ఈ కుల వ్యవస్థ లేదు. అయితే భారతీయులు వెళ్ళిన చోటల్లా అక్కడ కుల సమూహాలు ఏర్పడుతున్నాయి. అది క్రైస్తవులను, ముస్లింలను, బుద్ధులను, జైనులను ఎవరిని వదలలేదు. ఇలాంటి సమయాల్లో కులగణన కులాన్ని నిర్మూలించటానికి, ఆ కులాల్లో వారికి సదుపాయాలు పెంచి ఓటు బ్యాంక్ పెంచుకోవటానికా ? ఎవరు ఎలా ఉపయోగించుకున్నా, ఈ సర్వే ఖచ్చితమైన కులాల సంఖ్యను తేల్చగలిగితే విజయం సాధించినట్లే.

# చీకటి వెలుగులు



ప్రపంచవ్యాప్తంగా ఎన్నో ఆలయాలు ఉన్నాయి. ఎన్నో మతాలు ఉన్నాయి. ఎన్నో ఆరాధనా పద్ధతులు ఉన్నాయి. ఆలయాల తొలి ఆనవాళ్లు క్రీస్తుపూర్వం పన్నెండువేల ఏళ్లనాటివి. దాదాపు అన్ని మతాలూ దైవభక్తిని ప్రబోధించేవే! జ్ఞానమార్గాన్ని బోధించిన మతాలు లేకపోలేదు గాని, జనాలను భక్తిపారవశ్యం ఆకట్టుకున్నంతగా జ్ఞానం ఆకట్టుకున్న దాఖలాలు తక్కువ. భాషలు పుట్టి, లిపులు ఏర్పడి, సమాచారాన్ని శిలల మీద, మట్టి పలకల మీద, లోహపు రేకుల మీద, ఆకుల మీద నిక్షిప్తం చేయడం మొదలుపెట్టిన తర్వాత గాని ప్రపంచంలో జ్ఞానవ్యాప్తి మొదలు కాలేదు. మనుషులకు అక్షరజ్ఞానం అబ్బిన తర్వాత తమకు తెలిసిన సమాచారాన్ని తమకు దొరికిన సాధనాలను ఉపయోగించుకుంటూ లిఖితపూర్వకంగా నిక్షిప్తం చేయడం మొదలుపెట్టారు. చరిత్రలో తొలినాటి రచనల ఆనవాళ్లు క్రీస్తుపూర్వం నాలుగో సహస్రాబ్ది నాటివి.మానవాళి జ్ఞానయానానికి అవి తొలి మైలురాళ్లు. భక్తిపారవశ్యం ఒకవైపు, జ్ఞానయానం మరోవైపు మానవాళి మనుగడను ఆది నుంచి నిర్దేశిస్తూనే ఉన్నాయి. సామాజిక, తాత్త్విక, శాస్త్ర, సాంకేతిక పురోగతికి ఎందరో జ్ఞానులు బాటలు వేశారు. లోకమంతటా తమ జ్ఞానకాంతులను ప్రసరించారు. వినువీధిలో ఒకవైపు సూర్యుడు సహా అసంఖ్యాక నక్షత్రాలు నిరంతరం వెలుగులను వెదజల్లుతున్నా, మరోవైపు చీకటి నిండిన కృష్ణబిలాలు కూడా ఉన్నాయి. అలాగే ఈ లోకంలో ఒకవైపు జ్ఞానులు ప్రసరించిన జ్ఞానకాంతులు ఉన్నా, మరోవైపు మౌఢ్యాంధకారం కూడా అంతే గాఢంగా ఉంది. మానవాళిలో మౌఢ్య నిర్మూలనమనేది ఇప్పటికీ నెరవేరని కలగానే మిగిలింది. 'మతములన్నియు మాసిపోవును/ జ్ఞానమొక్కటి నిలిచి వెలుగును' అని గురజాడ ఆకాంక్షించారు. ఇప్పటి పరిస్థితులను గమనిస్తే, ఆయన ఆకాంక్ష నెరవేరడానికి ఇంకెన్ని యుగాలు పడుతుందో చెప్పడం కష్టం. ఆరాధించే వాటికి ఆలయాలను నిర్మించుకోవడం అనాది సంస్కృతి. దేవాలయాలను, ప్రార్థనాలయాలను నిర్మించుకున్న మనుషులు అక్కడితో ఆగిపోలేదు. ఆరాధ్య నటీనటులకు, నాయకులకు సైతం ఆలయాలను నిర్మించే స్థాయికి పరిణామం చెందారు. ప్రపంచంలో మౌఢ్యం శ్రుతిమించి మితిమీరిన కాలాల్లో సమాజాన్ని సంస్కరించడానికి ఎందరో సంస్కర్తలు ప్రయత్నించారు. జ్ఞానకాంతులతోనే మౌఢ్యాంధకారం పటాపంచలవుతుందని గ్రహించి, జ్ఞానవ్యాప్తికి కృషి చేశారు. ఒక తరం నుంచి మరో తరానికి జ్ఞానసంపదను అందించడానికి గ్రంథాలయాలను నెలకొల్పారు. ప్రపంచంలోని తొలి గ్రంథాలయం క్రీస్తుపూర్వం మూడో సహస్రాబ్దిలో ఏర్పడింది. ఇప్పటి సిరియాలోని టెల్ మార్దిక్ గ్రామంలో ఉందది. 'ది రాయల్ లైబ్రరీ ఆఫ్ ఎబ్లా' అనే ఈ గ్రంథాలయం తొలి జ్ఞాననిధి. ఇందులో ఇరవైవేల మట్టిపలకలపై ఉన్న రాతలు చెక్కుచెదరకుండా ఉన్నాయి. ఇది ద్విభాషా గ్రంథాలయం కావడం ఇంకో విశేషం. సుమేరియన్, ఎబ్లాయెట్ భాషలలో చిత్రలిపిలో రాసిన రాతలు ఆనాటి సామాజిక, వాణిజ్య, విద్యాపరమైన పరిస్థితులకు సాక్షీభూతంగా నిలిచి ఉన్నాయి. ఈ మట్టిపలకల్లో కొన్ని ఇప్పుడు సిరియాలోని డెమాస్కస్, అలెప్పో తదితర నగరాల్లోని మ్యూజియంలలో ఉన్నాయి. ప్రాచీనకాలంలో మన ఉపఖండ భూభాగంలోనూ నలంద, తక్షశిల విశ్వవిద్యాలయాల్లో గ్రంథాలయాలు ఉండేవి. ఇప్పుడు వాటి శిథిలావశేషాలు తప్ప ఆనాటి జ్ఞానసంపద ఏదీ మిగిలి లేదు. పురాతన గ్రంథాలయాలు ఏర్పడిన కాలంలోనే ప్రపంచవ్యాప్తంగా మూఢాచారాలు కూడా విస్తృతంగా ఉండేవి. ఆ తర్వాత కాలంలో చాలా మార్పులు జరిగాయి. జాన్ గూటెన్‌బర్గ్ రూపొందించిన ముద్రణ యంత్రం పుస్తకాల రూపురేఖలను మార్చేసింది. ఆధునిక పుస్తకాలకు అంకురారోపణ చేసింది. పారిశ్రామిక విప్లవ కాలంలో పుస్తకాల ముద్రణ పెరగడం మొదలైంది. వలస పాలనలు మొదలవడంతో ప్రజలకు బహుభాషా పరిచయం ఏర్పడి, సమాచార ఆదాన ప్రదానాలు ఊపందుకున్నాయి. బ్రిటిష్ హయాంలో మన దేశంలో నాటి కలకత్తా నగరంలో 'ఏషియాటిక్ సొసైటీ లైబ్రరీ' పేరుతో తొలి ఆధునిక గ్రంథాలయం 1781లో ఏర్పడింది. అప్పటికి సతీసహగమన దురాచారంపై ఇంకా నిషేధం విధించలేదు. మన తెలుగునేల మీద 1886లో తొలి ఆధునిక గ్రంథా లయాన్ని విశాఖపట్నంలో మంతిన సూర్యనారాయణమూర్తి నెలకొల్పారు. అప్పటికి కన్యాశుల్కం దురాచారం తీవ్రంగా ఉండేది. స్వాతంత్ర్యోద్యమ కాలంలోనే అయ్యంకి వెంకటరమణయ్య నేతృత్వంలో గ్రంథాలయోద్యమం కూడా మొదలైంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక అనేక మార్పులు జరిగాయి. ఎంతో అభివృద్ధి జరిగింది. ప్రజల్లో అక్షరాస్యత పెరిగింది. పత్రికలు, అధునాతన ప్రసార మాధ్యమాలు విస్తృతంగా అందుబాటులోకి వచ్చాయి. అయినా, జనాల్లో మౌఢ్యం పూర్తిగా అంతరించలేదు. ఇప్పటికీ మన దేశంలో గ్రంథాలయాల కంటే దేవాలయాలు, ప్రార్థనాలయాలే ఎక్కువ. వైజ్ఞానికాభివృద్ధి ఫలితంగా అందివచ్చిన సాంకేతికత సాధనాలను కూడా వ్యర్థవినోదానికి వినియోగించుకోవడంలో మన జనాలు అపార ప్రజ్ఞాధురీణులు. మౌఢ్య ప్రాబల్యం ఎంతగా పెరుగుతున్నా, జ్ఞానారాధకులు అంతరించిపోలేదు. అందుకు నిదర్శనమే కేరళలోని కాసర్‌గోడ్ జిల్లా కంబళూరులో వెలసిన పుస్తకాలయం. పుస్తకమే ఇందులోని దేవత. పుస్తకాలే ప్రసాదం. 'జ్ఞానమొక్కటి నిలిచి వెలుగును' అనే ఆకాంక్షను వెలిగించడానికి ఇదొక ఆశాదీపం.

# ఇది స్టేట్ ఫ్యాక్షనిజం కాదా?



ప్రభుత్వ యంత్రాంగంలో ముఠా తత్వాన్ని ప్రవేశపెడితే ఎలా ఉంటుంది? అచ్చంగా నేటి ఆంధ్రప్రదేశ్ పరిపాలన మాదిరిగా ఉంటుంది. కక్షలూ, కార్పణ్యాలూ, ప్రత్యర్థుల వేటలే ప్రధానాంశాలుగా సర్కారు ఎజెండాను ఆక్రమించాయి. ప్రజా శ్రేయస్సు గురించి మాట్లాడడం కూడా ఇప్పుడు అప్రకటిత నిషేధిత జాబితాలో చేరిపోయినట్టుంది. ఏలినవారిచ్చిన హామీల అమలు గురించి ప్రశ్నించడం కూడా నేరమైపోతున్నది. కేసుల బెత్తం కళ్లెర్రజేస్తున్నది. జైళ్లు నోళ్లు తెరుస్తున్నాయి. వల్లభనేని వంశీ, పోసాని కృష్ణమురళి, నందిగం సురేశ్, సుధారాణి, కృష్ణవేణి, రవీందర్‌రెడ్డి... ఇలా ఎంతమంది గొంతుకలపైకి ఫ్యాక్షన్ సర్కార్ పంజా విసిరిందో చూస్తూనే ఉన్నాము. అస్మదీయ బూతు జాగిలాలు మాత్రం ఎంతయినా పెట్రేగిపోయే వెసులు బాటును కల్పించారు. మొక్కుబడిగా ఒక్క పచ్చి బూతు జాగి లాన్ని అత్తారింటికి పంపినట్టు ఓ నాలుగు రోజులు లోపలికి పంపించి, సగౌరవంగా విడిచిపెట్టేశారు. ఈ బూతుశ్రీ కంటే కరుడుగట్టిన తీవ్రవాదులా... వంశీ, పోసాని, నందిగం వగైరాలు? కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి కాకముందే చంద్రబాబు అరెస్టుకు ప్రతీకారం తీర్చుకోవాలన్న దుగ్ధ ప్రభుత్వ యంత్రాంగంలో కనిపిస్తున్నది. యెల్లో మీడియాలో జ్వలిస్తు న్నది. అందుకు అవకాశమున్నదా అనే మీమాంస అవసరం లేదు. తాము కోరుకున్నట్టుగా కేసులు రాసుకోవడానికి గత ప్రభుత్వం అమలుచేసిన మద్యం పాలసీని ఎంచుకున్నారు. నిజానికి జగన్ ప్రభుత్వ పాజిటివ్ అంశాల్లో మద్యం పాలసీ కూడా ఒకటి. ఒక పాజిటివ్ అంశాన్ని నెగెటివ్ కోణంలో చూపెట్టడానికి రోజుకో సారా మజిలీ కథను, పూటకో పుక్కిటి పురాణాన్ని ప్రభుత్వ యంత్రాంగం వండి వార్చడం, యెల్లో మీడియా వడ్డించడం ఒక దైనందిన దైవకార్యంగా చేపట్టినట్టు కనిపిస్తున్నది. తాజాగా రిమాండ్ రిపోర్టుల పేరుతో వెలువ రిస్తున్న ఫిక్షన్ సాహిత్యంతో కొంతమందినైనా గందరగోళానికి గురి చేయాలనే ఉద్దేశం కనిపిస్తున్నది. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలుచేసిన మద్యం విధా నంలో గందరగోళానికి గురి కావలసినంత సంక్లిష్టత ఏమీ లేదు. సామాన్యుడికి కూడా అర్థమయ్యే సులభమైన విధానం అది. మద్యం మహమ్మారి విష ప్రవాహానికి సంసారాలు ఛిద్రమవుతున్నాయనే మహిళల ఆక్రందనను 'పాదయాత్ర' సందర్భంగా జగన్ గమనించారు. దీనికి ముగింపు పలకడం కోసం మద్య నిషేధం విధించాలనే ఆలోచన చేశారు. అయితే గత అనుభవాల దృష్ట్యా ఏకాయెకిన నిషేధించడం సాధ్యమయ్యే పని కాదని, ఆచరణాత్మక పద్ధతిలో దశలవారీ నిషేధాన్ని ఎంచుకున్నారు. మద్యం షాపుల సంఖ్యను తగ్గించారు. లాభాపేక్షతో దొంగ చాటు అమ్మకాలు, కల్తీ వంటివి జరగకుండా ప్రైవేట్ వ్యాపా రాన్ని తొలగించి ప్రభుత్వ పరిధిలోకి అమ్మకాలను తీసు కొచ్చారు. ఫలితంగా 43 వేల బెల్ట్‌షాపులను విజయవంతంగా మూసివేయడం సాధ్యపడింది. విచ్చలవిడిగా మద్యం తయారీని నిరుత్సాహపరచడానికి ఒక్క డిస్టిలరీకి కూడా కొత్తగా అనుమతి నీయలేదు. మద్యం దుకాణాల సంఖ్యను కూడా గణనీయంగా పది శాతం కంటే ఎక్కువగానే తగ్గించారు. వాటికి అనుబంధంగా ఉండే పర్మిట్ రూములూ మూతపడ్డాయి. దుకాణంలో అమ్మ కాలు జరిగే సమయాన్ని తగ్గించి, రాత్రి 9 గంటలకే మూసేశారు. టీడీపీ హయాంలో అనధికారికంగా 24 గంటలూ మద్యం అమ్మకాలు సాగేవి. వ్యాపారులంతా టీడీపీ అనుయాయులే కనుక, పైగా మామూళ్లు ఇచ్చేవారే కనుక ఈ వేళల నియంత్రణ సాధ్యం కాలేదు. జగన్ ప్రభుత్వ చర్యల పర్యవసానంగా మద్యం విక్రయాలు గణనీయంగా పడిపోయాయి. చంద్రబాబు సర్కార్ చివరి సంవత్సరంలో (2018%-%2019) ఐఎమ్ఎఫ్ఎల్, బీర్లు కలిపి 6 కోట్ల 61 లక్షల కేసుల అమ్మకాలు జరిగితే, జగన్ ప్రభుత్వ చివరి సంవత్సరానికి (2023%-%24) 4 కోట్ల 44 లక్షలకు పడిపోయింది. అంటే అమ్మకాల్లో మూడో వంతు తగ్గింది. దశలవారీ మద్య నిషేధం అనే జగన్ సర్కార్ పెట్టుకున్న ఒక లక్ష్యంలో దీన్నొక పెద్ద ముందడుగుగా పరిగణించాలి. వినియోగం ఇంత తగ్గినా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం తగ్గలేదు. పైపెచ్చు గణనీయంగా పెరిగింది. మద్యాన్ని తయారు చేసే డిస్టిలరీలకు కొత్తగా ఒక్క అనుమతిని కూడా జగన్ ప్రభుత్వం ఇవ్వలేదు. అధిక లాభాలకోసం విచ్చలవిడిగా అమ్మకాలు సాగించే ప్రైవేట్ వ్యక్తులను ఈ వ్యాపారం నుంచి తప్పించారు. మొత్తం విధానం ఇంత పారదర్శకంగా ఉన్న పుడు స్కామ్ ఎక్కడ జరిగే అవకాశముందన్న ప్రశ్నల జోలికి కూటమి సర్కార్ గానీ, దర్యాప్తు చేస్తున్న సిట్ బృందం కానీ వెళ్లదలచుకోలేదు. జగన్ ప్రభుత్వ హయాంలో చంద్రబాబును అరెస్టు చేశారు కనుక, ఇప్పుడు ప్రతీకారం తీర్చుకోవలసిందే, కేసులు నడపాల్సిందే అన్నట్టుగా వారి వైఖరి కనబడుతున్నది. మద్యం అమ్మకాల్లో జగన్ ప్రభుత్వం 3 వేల కోట్ల స్కామ్‌కు పాల్పడిందని అధికారంలోకి వచ్చిన నెల రోజులకే చంద్రబాబు తేల్చిపారేశారు. జూలైలో శ్వేతపత్రం పేరుతో జరిగిన కార్యక్ర మంలో ఆయన ఈ లెక్క చెప్పారు. ఆయన నోటివెంట వచ్చిన 'అంకె'ను నిజం చేయడానికి దర్యాప్తు బృందం ఇప్పుడు కథలు అల్లుతున్నట్టు కనిపిస్తున్నది. ఈ కేసులో ప్రభుత్వ ఖజానా నుంచి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడానికి తీసుకున్న నిర్ణయం ఏమన్నా ఉన్నదా? నిబంధనలకు విరుద్ధంగా ప్రజా ధనాన్ని ఎవరికైనా దోచిపెట్టిన అంశం ఇమిడి ఉన్నదా? లంచా లకు ఆశించి ప్రైవేట్ వ్యక్తులకు వనరుల్ని కట్టబెట్టిన వైనం ఈ కథలో కనబడుతున్నదా? మరి స్కామ్ ఎక్కడ? చంద్రబాబును అరెస్టు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ ఇందుకు పూర్తిగా భిన్నమైనది. రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ కోసం జర్మనీకి చెందిన సీమెన్స్ కంపెనీ ఉదారంగా సాయం చేస్తున్నదనీ, ఇందులో పది శాతం నిధుల్ని సమకూర్చితే వాళ్లు 90 శాతం విడుదల చేస్తారనీ ఓ కట్టుకథను అల్లిపెట్టారు. సీమెన్స్ కంపెనీ ఆ తదనంతర కాలంలో స్వయంగా ఖండించడం వల్ల ఇది కట్టుకథని రూఢి అయింది. పది శాతం కింద రూ.371 కోట్లను విడుదల చేయాలని ముఖ్యమంత్రి కార్యా లయం నుంచి ఆర్థిక శాఖకు ఆదేశాలు వెళ్లాయి. సదరు సీమెన్స్ నిధులను విడుదల చేయకముందే పది శాతాన్ని విడుదల చేయడం నిబంధనలకు విరుద్ధమన్న అభ్యంతరాలను తోసి పుచ్చి నిధుల విడుదలకు ముఖ్యమంత్రి కార్యాలయం ఒత్తిడి చేసింది. పైగా తాము చెబుతున్న సీమెన్స్ కంపెనీకి కాదు, మధ్యలో ఓ బ్రోకర్ కంపెనీకి ఈ నిధులు బదిలీ చేశారు. అక్కడి నుంచి అందులో 241 కోట్ల రూపాయలు పుణె, అహ్మదా బాదుల్లోని షెల్ కంపెనీల ద్వారా ప్రయాణించి దుబాయ్,సింగపూర్ కంపెనీలకు చేరుకున్నాయని, ఆ పిదప చేరాల్సిన చివరి మజిలీకి కూడా చేరుకున్నాయని సీఐడీ ఆధారాలతో నిరూపించింది. 241 కోట్లతో స్కిల్ డెవలప్‌మెంట్‌కు అవస రమైన పరికరాలు కొనుగోలు చేసినట్టు పుణె షెల్ కంపెనీ నకిలీ ఇన్‌వాయిస్‌లు సృష్టించి ఈడీకి దొరికిపోవడంతో ఈ బాగోతం డొంకంతా కదిలింది. చంద్రబాబు అరెస్టు వెనుక ఇంత నిరూ పణ ఉన్నది. జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన మద్యం పాలసీలో ఒక లక్ష్యం ఉన్నది. ఒక సదుద్దేశం ఉన్నది. ఆ లక్ష్యసాధనలో అనుకున్న మేరకు విజయం సాధించారు కూడా! ఇందులో ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే అంశం లేదు. స్కామ్ జరగ డానికి కూడా అవకాశాలు లేవు. చంద్రబాబు సర్కార్ 2015లో మద్యం దుకాణాలు, బార్లపై విధించే ప్రివిలేజ్ ఫీజును తొల గిస్తూ ఒక రహస్య జీవోను విడుదల చేసింది. ఇందులో దురుద్దేశం ఉన్నది. డబ్బు సంపాదించే లక్ష్యం కనిపిస్తున్నది. మద్యం దుకాణాలు గానీ, బార్లు గానీ వాటి ఏడాది టార్గెట్‌ను మించి అమ్మకాలు సాగిస్తే ఆ అదనపు అమ్మకాలపై ప్రభుత్వాలు ప్రివిలేజ్ ఫీజు వసూలు చేసేవి. ప్రభుత్వానికి ఇదొక ఆదాయ వనరుగా ఉండేది. చీకటి జీవో ద్వారా చంద్రబాబు ఆ ఫీజును మాఫీ చేశారు. తద్వారా నాలుగేళ్లలో ఖజానాకు 5 వేల కోట్లు నష్టం జరిగిందని అంచనా! ఖజానాకు గండి పడినందువలన ప్రైవేట్ వ్యాపారులు లాభపడ్డారు. తమకు లాభాలు తెచ్చిపెట్టే నిర్ణయాన్ని తీసుకు న్నందుకు ప్రైవేట్ వ్యక్తులు లంచాలు చెల్లించే అవకాశం ఉంటుందా? ఉండదా? దాన్ని స్కామ్ అంటారా, లేదా? అట్లాగే 2014%-%2019 మధ్యకాలంలో 200 రకాల దిక్కుమాలిన బ్రాండ్లు రంగప్రవేశం చేశాయి. దీనివల్ల లాభాలు పొందింది డిస్టిలరీల వాళ్లు! ఏపీకి మద్యం సరఫరా చేస్తున్న 20 డిస్టిలరీలలో 14 చంద్రబాబు హయాంలో అనుమతి తెచ్చుకున్నవేనని సమా చారం. మిగిలిన ఆరు వేర్వేరు సమయాల్లో అనుమతి పొందాయి. జగన్ అనుమతించిన డిస్టిలరీ ఒక్కటి కూడా లేదు. ఈ విషయాలను పరిశీలించినప్పుడు ఎవరిది పారదర్శక విధానమో, ఎవరిది కుంభకోణ విధానమో గ్రహించడం బ్రహ్మ విద్యేమీ కాదు. ప్రస్తుత లిక్కర్ కేసు నమోదు వెనుక రాజకీయ దురుద్దేశాలున్నాయని పిటిషనర్లు ప్రాథమికంగా రుజువు చేయగలిగారని

# దేశవ్యాప్త జనాభా లెక్కల సేకరణలో కులగణనను చేర్చేనా..?

భారతదేశం బ్రిటిష్ వారి ఆధీనంలో ఉన్నప్పుడు 1931లో జనాభా లెక్కలతో పాటు కులాల వారీగా లెక్కలు తీశారు. 94 సంవత్సరాల అనంతరం మొదటి సారిగా భారత ప్రభుత్వం ఈసారి జనాభా లెక్కలతో పాటు కులగణను కూడా చేపడుతామని ప్రకటించింది. ఈ కులగణన "సమాజం ఆర్థికంగా, సామాజికంగా బలంగా మారుతుందని, దేశ ప్రగతికి ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగటానికి ఉపయోగపడుతుందని " కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. జనాభా గణన ఎప్పుడు జరుగుతుందనేది ఇంకా వివరాలు రాలేదు. 2021 లో జరగాల్సిన జనాభా లెక్కల సేకరణ ఇంకా జరగలేదు. ఈ లెక్కల్లో జరగబోయేది ఏమిటి..? వెనుక బడిన సమూహాలు పెరుగుతయా? విభజన మరింత పెరుగుతుందా ? బీహర్‌లో కులగణల లోచేపట్టగా, అక్కడి అట్టడుగు వర్గాలలో గతంలో ఉన్నవారికంటే ఎక్కువ ఉన్నట్లు లెక్కలు తేలితే ప్రభుత్వం వారి రిజర్వేషన్ కోటాను పెంచవచ్చు.

పాతబట్టలను దానం చేయం.. దాచిపెట్టుకుంటాం.!

2024 జాతీయ ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలలో పెరుగుతున్న అసంతృప్తి ప్రతిపక్ష పార్టీలకు ఉత్తేజిత పరిచింది. కులాల ప్రస్తావన లేకుండా ఎన్నికల్లో పాల్గొన్న పార్టీలకు పార్లమెంట్ సభ్యుల సంఖ్య తగ్గిపోవడానికి ఇదొక కారణమైపోయింది. మైనారిటీలో పడిపోయారు. 2023లో చాలా రాష్ట్రాల్లో కుల సర్వేలు నిర్వహించారు. గతంలో కంటే అణగారిన కులాలలో చాలా ఎక్కువ మంది ఉన్నారని తేలింది. 2011 లో రాష్ట్రం లో ఒక కుబీల సర్వే జరిగింది. దాని పూర్తి ఫలితాలను బహిరంగ పరచలేదు. 2014 అనంతరం తెలంగాణ ప్రభుత్వం ఒక రోజు సర్వే పేరిట రాష్ట్రమంతటా సెలవుదినంగా ప్రకటించి, అందర్నీ ఇళ్లలోనే ఉండాలనే నిబంధన విధించి, ప్రభుత్వ ఉద్యోగులతోనే సమగ్ర సర్వే ఒకటి నిర్వహించింది. కానీ దాని ఫలితాన్ని బహిర్గత పరచలేదు. ఆ డాటాను దేనికి వాడుకున్నారో కూడా చెప్పలేదు. 2014 అనంతరం తెలంగాణలో మరో మూడు సర్వే లు జరిగాయి. అన్నీ సమగ్ర అన్నారు. నిజానికి అన్ని అసమగ్రమే. గణాంకాలు ఒకదానితో మరొకటి సరిపోలక వివాదాస్పదమైంది.

జెండా పాతిన బలూచిస్తాన్.. ప్రాంతీయ ఉద్యమాలతో జయకేతనం

ఇంటి పన్ను, కరెంటు బిల్లు, వాటర్ బిల్లు కచ్చితంగా అన్నీ ఇళ్ళలో వసూలు చేసే ప్రభుత్వాలు కులగణను ఆ స్థాయిలో ఎందుకు చేయలేకపోతుంది ? 12 ఏళ్లలో కొత్త రేషన్ కార్డు ఇవ్వలేకపోయారు. గతంలో ఇలాంటి సర్వే లు ప్రభుత్వ ఉద్యోగులు చేసేవారు. ఇప్పుడు అంతా ఔట్ సౌర్సింగే ఒక ప్రధాన కాంట్రాక్టర్ అతని క్రింద మరో సబ్ కాంట్రాక్టర్ వారి కింద ఎలాంటి యోగ్యత లేని పేరుకూడా సరిగ్గా రాయలేని ఏమ్యూనిరేటర్ల. సర్వేలో చాంతడంత కలెక్ట్ చేసే అంశాలు ఐదు పదుల అంశాలు పేరుకి కులగణన. సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల సర్వే. ఎమ్యూనరేటర్లు వాటిని పలకలేక, అడగలేక నాలుగు, అయిదు ప్రశ్నలతో ముగించేవారు. కొన్ని చోట్ల ఆస్తుల వివరాలు అడుగుతున్నారని జవాబు ఇవ్వలేక ఇంటి వాళ్ళు వచ్చిన వారిని తిప్పి పంపారు. ఇక ఎమ్యూనరేటర్లు ప్రతి ఇంటికి తిరగకుండా అక్కడక్కడ పని చేసుకుని వెళ్లిపోయేవారు. అందుకే ఏ సర్వే కూడా అధికారికం కాలేకపోయాయి.

స్కైలాబ్.. మానవ సంబంధాలను ఏకం చేసిన ఉపగ్రహం

కులం అంటే ఎన్నికల ప్రచార అస్త్రం కాకూడదు. ఎటువంటి పక్షపాతం లేకుండా ఉండాలి. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు బాధ్యతగా చెయ్యాల్సిన సర్వే ఇది. భారతదేశంలో కుల వ్యవస్థ హిందూ గ్రంథాలలో మూలాలను కలిగి ఉంది. చారిత్రకంగా జనాభాలో సోపానక్రమంలో క్రమబద్ధీకరించబడింది. ఇది ప్రజల వృత్తులను నిర్వచించింది. వారు ఎక్కడ నివసించాలి, జన్మించిన కుటుంబ పరంగా ఎవరిని వివాహం చేసుకోవాలి, ఉమ్మడి ప్రదేశాల్లో ఏ బావిలో నీరు తాగాలి, వందల ఏళ్లుగా కోట్లాదిమంది కి ఈ కుల వ్యవస్థ జీవితాన్ని నిర్దేశిస్తుంది. విద్య నుండి ఉద్యోగావకాశాల వరకు. గ్రామాల నుండి పట్టణాల వరకు, అక్కడి నుంచి విదేశాల వరకు. అంటరానితనం దేశమంతా విస్తరించి ఉంది.

బ్యాంక్ మెసేజ్‌లలో ఈ కోడ్స్‌కు అర్థాలేంటో తెలుసా? ట్రాయ్ నిబంధనలు వర్తిస్తాయా?

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

మంగళవారం- 20 - మే - 2025

## గిరిజనుల సమస్యల పరిష్కారానికి సేవాలాల్ సేన

## ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం



హనుమకొండ (కదిలించే వార్త) మే 19: గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సేవాలాల్ సేన ప్రతినిధులు హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి సేవాలాల్ సేన హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కునుసోతు మురళి నాయక్ నాయకత్వం వహించారు. వినతి పత్రంలో కీలకంగా పేర్కొన్న అంశాలు ఏమనగా కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా మారుస్తూ చర్యలు తీసుకోవాలి. గ్రామపంచాయతీ శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను గిరిజనులకే కేటాయించాలి. తండాల అభివృద్ధికి ప్రత్యేకంగా తండా అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేయాలి. ప్రతి గ్రామ పంచాయతీకి సంవత్సరానికి రూ.1 కోటి నిధులు కేటాయించాలి. నకిలీ విత్తనాలను అరికట్టి, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సబ్సిడీపై సరఫరా చేయాలి. ఈ సందర్భంగా మురళి నాయక్ మాట్లాడుతూ, "గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. సేవాలాల్ సేన పోరాటం కొన సాగుతుంది," అని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భుక్యా రామకృష్ణ నాయక్, విద్యార్థి సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు అశోక్ నాయక్, వరంగల్ జిల్లా కన్వీనర్ మోహన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## దేవాంగ కులాలకు అన్యాయం చేసేలా దేవాంగ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసిన కూటమి ప్రభుత్వం

పద్మశాలి కార్పొరేషన్ లో డైరెక్టర్లుగా ఉన్న దేవాంగులు రాజీనామా చేయాలి..

దేవాంగుల ఉనికిని కాపాడుకోవాలి

రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ బొప్పన తిలక్ బాబు ధ్వజం



వరదయ్యపాలెం (కదిలించే వార్త) మే 19: దేవాంగులను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుని చిన్నచూపు చూస్తున్న కూటమి ప్రభుత్వం దేవాంగులకు అన్యాయం చేసేలా దేవాంగ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేయడం దుర్మార్గమని రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ బొప్పన తిలక్ బాబు ధ్వజమెత్తారు.వరదయ్యపాలెంలో సోమవారం ఆయన మాట్లాడుతూ. గత జగనన్న హయాంలో వైసీపీ ప్రభుత్వం దేవాంగులకు గుర్తింపు ప్రాధాన్యత కల్పిస్తూ దేవాంగ అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేసి సముచిత స్థానం కల్పిస్తే.. దేవాంగుల ఓట్లు పొందిన కూటమి ప్రభుత్వం దేవాంగులకు అన్యాయం చేస్తూ దేవాంగ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయకపోవడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు.పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేసి అందులోనే దేవాంగులకు తూతూ మంత్రంగా డైరెక్టర్లుగా నియమించి ద్రోహం చేస్తున్నారని ఆయన విమర్శించారు.కూటమి ప్రభుత్వంలో ఉన్న దేవాంగులకు ఆత్మాభిమానం ఉంటే పార్టీకి రాజీనామా చేసి దేవాంగ కార్పొరేషన్ కోసం పోరాడాలని లేదా ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని బొప్పన తిలక్ బాబు డిమాండ్ చేశారు. అంతేకాకుండా పద్మశాలి కార్పొరేషన్ లో డైరెక్టర్లుగా ఉన్న దేవాంగులు వెంటనే రాజీనామా చేయాలని ఆయన స్పష్టం చేశారు.దేవాంగుల సంక్షేమ అభివృద్ధి కోసం అందరూ ఐక్యంగా పోరాడి దేవాంగుల ఉనికిని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## త్రిపుర మాజీ సీఎం విప్లవ కుమార్ దేవ్ గారిని

## కలిసిన బిజెపి నాయకులు మురళి



వరదయ్యపాలెం (కదిలించే వార్త) మే 19: త్రిపుర మాజీ సీఎం ప్రస్తుత ఎంపీ శ్రీ విప్లవ్ కుమార్ దేవ్ గారు "ఆపరేషన్ సిందూర్" లో శ్రీ నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాల అభినందన కార్యక్రమానికి తిరుపతికి విచ్చేసిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించిన వరదయ్య పాలెం మండలం బిజెపి నాయకులు, ఆర్. మురళి

## నేడే మెగా రక్తదాన శిబిరం.. తారక్ చేయూత

## చారిటబుల్ ట్రస్ట్, జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు.



ధర్మవరం(కదిలించే వార్త) మే 19:పట్టణంలోని రంగా థియేటర్ ఆవరణములో ఈనెల 20వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు మెగా రక్తదాన శిబిరమును నిర్వహిస్తున్నట్లు తారక్ చేయూత చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు అంకె రామాంజనేయులు ఉపాధ్యక్షులు వెంకటేష్, జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ తుకారాం, ముత్యాలు, రమేష్, నవ కుమార్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జూనియర్ ఎన్టీఆర్ నందమూరి తారకరామారావు జన్మదిన సందర్భంగా ఈ మెగా రక్తదాన శిబిరమును నిర్వహించడం మాకెంతో ఆనందదాయకంగా ఉందని తెలిపారు. రక్తదానం చేసిన వారికి ఒక లక్ష రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కలదు అని వారు తెలిపారు. ఇప్పటికే తారక్ చేయూత చారిటబుల్ ట్రస్టు జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున ఈ మెగా రక్తదాన శిబిరంలో రక్తము ఇచ్చేందుకు అధిక సంఖ్యలో ప్రజలు ముందుకు రావాలని, ఈ శిబిరమును విజయవంతం చేయాలని వారు తెలిపారు.

## నామకరణ మహోత్సవ వేడుకల్లో వైకాపా నాయకులు



పులివెందుల (కదిలించే వార్త) మే 19: పులివెందుల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు కొత్త రవికుమార్ కుమారుడు కొత్త బాలాజీ కుమార్తె నామకరణ మహోత్సవ వేడుకలు వాసవి ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించగా కొత్త రవి ప్రత్యేక ఆహ్వానం మేరకు పులివెందులలోని పులివెందుల వైకాపా నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పులివెందుల పురపాలక ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, భూమయ్య గారి పల్లె జడ్పిటిసి బైపురెడ్డి, వెంగమనులు హాజరై కొత్త రవి మనవరాలను అక్షింతలు వేసి ఆశీర్వచనాలు అందించారు అనంతరం వారు ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్యులు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఎం ఇ ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక



పులివెందుల (కదిలించే వార్త) మే 19: పులివెందుల నియోజకవర్గం ఎం ఇ ఎఫ్ నూతన కమిటీని సోమవారం ఎన్నుకోవడం జరిగింది. ఎం ఈ ఎఫ్ గౌరవ అధ్యక్షులుగా రామకృష్ణ గౌరవ సలహాదారులుగా గంగన్న,శ్రీనివాసులు, జి ప్రసాద్ హరిప్రసాదులు అధ్యక్షుడుగా కే రవీంద్ర ఉపాధ్యక్షులుగా కత్తి శ్రీనివాసులు రామాంజనేయులు అడవి రాముడు ప్రధాన కార్యదర్శిగా చిరంజీవి సహాయ కార్యదర్శిగా సుబ్రహ్మణ్యం, వీరుడు, కోశాధికారిగా రాంప్రసాద్ కార్యనిర్వహణ కార్యదర్శి రవీంద్ర రవిశంకర్ కార్యనిర్వాహ సభ్యులు రామాంజనేయులు విఆర్ రామాంజనేయులు బాల వీర నారప్ప గంగరాజు గంగాధర లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా అధ్యక్షుడు కే రవీంద్ర మాట్లాడుతూ నాపై నమ్మకంతో పులివెందుల నియోజకవర్గం ఎన్నుకున్నందుకు ఎంఈఎఫ్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులకు జిల్లా అధ్యక్షులకు,నాయకులకు ప్రతి ఒక్కరు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. నాపై నమ్మకంతో ఈ పదవిఇచ్చినందుకు ఎంఈఎఫ్ తరపున తన వంతు కృషి చేస్తానన్నారు అలాగే సభ్యులకు సహాయ సహకారాల అందిస్తామన్నారు ఎం ఈ ఎఫ్ బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు

## సమగ్ర నివేదికతో సర్వసభ్య సమావేశం కి రావాలి.

## ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ



వేముల (కదిలించే వార్త) మే 19: వేముల మండలంలో రేపు జరిగే మండల సర్వసభ్య సమావేశం కు మండల స్థాయి అధికారులు,ప్రజా ప్రతినిధులు ప్రతిఒక్కరూ తప్పకుండా సమగ్ర నివేదికతో సమావేశం కి రావాలి అని వేముల మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు చల్లా గంగాదేవి వెంకట నారాయణ అన్నారు.సోమవారం ఉదయం ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ మాట్లాడుతూ వేముల మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 21వ తారీకు అనగా రేపు బుధవారం ఉదయం 10:30 నిమిషములకు, వేముల మండల ప్రజా పరిషత్ కార్యాలయం సభా భవనం నందు జరుగును అని ,కావున మండల సాధారణ సర్వసభ్య సమావేశం కు సభ్యులందరూ హాజరుకావాలని మండలం లోని అన్ని శాఖల అధికారులు సమగ్ర నివేదికతో సమావేశం కు రావాలి అని పేర్కొన్నారు. వేముల మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సాధారణ సమావేశం కి జెడ్పీటీసీ సభ్యులు, సర్పంచులు మరియు ఎంపీటీసీలు కో ఆప్షన్ సభ్యులు వీలు కలుగజేసుకుని తప్పక హాజరు కావాలన్నారు.ఆయా శాఖల అధికారులు తప్పకుండా సమగ్ర నివేదిక తో సమావేశం కి ,సమయ పాలన పాటించి రావాలన్నారు.మధ్యాహ్నం భోజనం అనంతరం సమావేశం ముగుస్తుంది అని వారు అన్నారు.

## యురేనియంటైయిల్ పాండ్ వల్ల జరిగే అనర్థాల గురించి

## బీటెక్ రవి ని కలిసిన యురేనియం ప్రాంత గ్రామ ప్రజలు



పులివెందుల(కదిలించే వార్త) మే 19: పులివెందుల నియోజకవర్గం వేముల మండలం తుమ్మలపల్లి యురేనియం ప్రాజెక్ట్ సంబంధించిన టైయిల్ పాండ్ వల్ల జరిగే అనర్థాల గురించి యురేనియం ట్రేడ్ యూనియన్ నాయకుడు శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) ని కలిసి వివరించారులి .ఈ టెలింగ్ పాండ్ వల్ల పచ్చని పంటలు పూర్తి స్థాయిలో దెబ్బతింటున్నావి. అలాగే నీరు కలుషితమై త్రాగునీరు, సాగు నీరు పూర్తి స్థాయిలో కలుషితమైతున్నాయిని అని నష్టపరిహారం ఇవ్వాలని,మా భూములు కూడా తీసుకోని మాకు ఉద్యోగవాకాశాలు కల్పించాలని దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి చుట్టు పక్కల గ్రామంలోని ప్రజలను కాపాడవలసిందిగా బీటెక్ రవి ని యురేనియం ప్రాంత గ్రామ ప్రజలు కోరారు. యురేనియం ప్రాంత గ్రామ ప్రజల కోరిక మేరకు రేపు ఉదయం టైలింగ్ పాండ్ ను అధికారులతో కలిసి పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాను అని మీకు తప్పకుండా న్యాయం చేస్తామని భరోసా ఇవ్వడం జరిగింది.



## ఇండియా పాక్ దౌత్య సంబంధాల

## సమావేశంలో పాల్గొన్న ఎంపీ అవినాష్ రెడ్డి....



పులివెందుల (కదిలించే వార్త) మే 19: మధ్య ప్రస్తుతం ఉన్న దౌత్య సంబంధాలపై మంగళవారం అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం ఢిల్లీ లో భారత విదేశాంగ కార్యదర్శి విక్రం మిశ్రి ఇచ్చిన బ్రీఫింగ్‌లో పాల్గొన్న విదేశీ వ్యవహారాల కమిటీ సభ్యులు, కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్‌రెడ్డి ,విదేశీ వ్యవహారాల కమిటీ చైర్మన్ శశిథరూర్ తో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో తిరంగయాత్ర..

దేశ సమర్థతను తెలిపిన ఇద్దరు మహిళలు...

ఉగ్రవాదన్ని ప్రోత్సహించే దేశాలకు హెచ్చరిక ........



పులివెందుల (కదిలించే వార్త) మే 19: పులివెందుల మున్సిపాలిటీ నందు "ఆపరేషన్ సిందూర్" విజయవంతమైన సందర్భంగా త్రివిధ దళాలకు మద్దతుగా పట్టణంలోని పాత బస్టాండ్ నుండి పూల అంగళ్ల సర్కిల్ " వరకు కూటమి నాయకులు,కార్యకర్తలతో కలిసి తిరంగా యాత్ర (ర్యాలీ) నిర్వహించారు. ఈ ర్యాలీలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) మారెడ్డి లతా రెడ్డి , త్రివర్ణ పతాకాన్ని చేత పట్టుకొని ఆపరేషన్ సిందూర్ విజయం నేపథ్యంలో, పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ఊచకోత కోసిన భారత త్రివిధ దళాలకు అభినందనలు తెలుపుతూ, వారి పోరాట పటిమకు, సేవలకు సంఘీభావంగా తిరంగా యాత్ర(ర్యాలీ)లో పాల్గొనడం జరిగింది.ఈ తీరంగా ర్యాలీలో టిడిపి నాయకులు మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, టిడిపి నాయకులు పార్థసారధి రెడ్డి,, కూటమి నాయకులు బీజేపీ జిల్లా అధ్యక్షుడు సుబ్బారెడ్డి, మార్క్ ఫైడ్ డైరెక్టర్ శశి భూషణ్ రెడ్డి , వేంపల్లె మండల పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి , టీబీ హెల్పి చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి ,మాజీ జడ్పీటీసీ పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి , భాస్కర్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి,తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



## మహిళపై దాడి చేసి ఇంట్లో సామానులు లారీ కెత్తుకుని

## ఇంటికి తాళం వేసిన దుండగులపై చర్యలు



కడప (కదిలించే వార్త) మే 19: కడప నగరంలోని 15 డివిజన్, శివానందపురం కాలనీ యందు రోడ్ నెంబర్ 8 లో పిచ్చమ్మ తన కూతురు వెంకటసుబ్బమ్మ ఇంట్లో నివాసం ఉండగా కొడుకు జీవనోపాదం కొరకు కోడూరులో ఉండగా కొంతమంది దుండగులు వచ్చి వాళ్లను ఇంటి నుంచి బయటికి ఈడ్చి కొట్టి నానా బూతులు తిడుతూ లారీ తీసుకొచ్చి సామానులు మొత్తం అలాగే మా అమ్మ ను లారీలో తీసుకొని ఎక్కడికో తీసుకెళ్లారని ఆమె బోరుణ ఏడుస్తుంది. చుట్టుపక్కవారిని విచారించగా బాల గురయ్యా కుమారులు ఇద్దరూ బాలచంద్ర, బాల కుమార్, తోపాటు మరి కొంతమంది వచ్చి సామాను వేసుకొని ఎక్కడికో వెళ్లిపోయారని ఆమె వాపోయారు. ఆ దుండగులపై చర్యలు తీసుకోవాలని మా అమ్మ ను కాపాడాలని కొరింది.

## దేశ చరిత్ర హననం... ప్రధాని మోడీ దేశద్రోహం

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజం



కడప (కదిలించే వార్త) మే 19: కేంద్ర ప్రభుత్వం మరోసారి తాజాగా సెంట్రల్ స్టడీస్ కు సంబంధించిన ఏడో తరగతి సోషల్ సైన్సెస్ సబ్జెక్టులో మొఘల్ చక్రవర్తుల చరిత్ర, ఢిల్లీ సుల్తానుల చరిత్రను పూర్తిగా తొలగించడం తో ప్రధాని నరేంద్ర మోడీ దేశద్రోహానికి పాల్పడ్డారని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజమెత్తారు. కడప కలెక్టరేట్లో సోమవారం ఆయన కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మయాన రహమతుల్లా ఖాన్, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమాల్ బాషా తో కలిసి జిల్లా కలెక్టర్ కు దీనిపై వినతి పత్రం సమర్పించారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం కేవలం ముస్లిం మైనార్టీల పట్ల మతవిద్వేషంతో ఎంతో ప్రాశస్త్యం కలిగిన మొగలుల చరిత్ర, ఢిల్లీ సుల్తానుల చరిత్రను తొలగించడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఇది పూర్తిగా దేశ చరిత్ర హననం చేయడమేనని విమర్శించారు. మతం పేరిట ముస్లింలను పూర్తిగా అణగదొక్కేందుకు వారికి సంబంధించిన చరిత్రను పాఠ్యాంశాలలో తీసివేయడం సరికాదన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుండి దేశ చరిత్రలో పూర్తిగా అంతర్భాగమైన మొఘలులు, ఢిల్లీ సుల్తానుల చరిత్ర ప్రతి తరగతికి సంబంధించిన పాఠ్యాంశంలో సిలబస్ గా ఉందన్నారు. అయితే మతవిద్వేష పాలకుడు, నియంత ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం లోని ఎన్సీఈఆర్టీ ఇటీవల ఏడవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు కేంద్ర సిలబస్ లో సదరు చరిత్రను తీసివేసినట్లు ప్రకటించడం దారుణమన్నారు. వెంటనే తొలగించిన సదరు దేశ చరిత్రను తిరిగి చేర్చాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఉద్యమాలు చేస్తుందని హెచ్చరించారు. అలనాటి రాజుల పరాక్రమాలు, చరిత్ర పరిపాలన విధానాన్ని పూర్తిగా తుడిచి పెట్టేందుకు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మతవిద్వేష అజెండాను కేంద్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేయడానికి తప్పుపట్టారు. భవిష్యత్తులో కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విద్యా వ్యవస్థలో ఈ దేశ చరిత్ర తొలగింపు నకు అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల దేశ చరిత్ర హననానికి మూలకారకుడైన ప్రధాని నరేంద్ర మోడీ దేశద్రోహానికి పాల్పడ్డ వ్యవహారంలో కేంద్రం కు మద్దతిస్తున్న తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. వెంటనే దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## రెగ్యులర్ వి.సి. ని నియమించాలి :

యోగి వేమన యూనివర్సిటీలో ఉన్న సీనియర్ అధికారులను ఇన్చార్జి వైస్ ఛాన్స్ లర్ గా నియమించాలి

ఏఐఎస్బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్ డిమాండ్




కడప (కదిలించే వార్త) మే 19: యోగి వేమన యూనివర్సిటీ కి రెగ్యులర్ వైస్ ఛాన్స్ లర్ లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, యోగి వేమన యూనివర్సిటీ పరిధిలోని సమస్యలను పరిష్కరించడానికి అధికారి లేకుండా పోయారని వెంటనే యోగి వేమన యూనివర్సిటీకి రెగ్యులర్ వైస్ ఛాన్స్ లర్ ను, లేదా యోగి వేమన యూనివర్సిటీలో సీనియర్ అధికారులు ఇన్చార్జి వైస్ ఛాన్స్ లర్ గా నియమించి, విద్యార్థుల యొక్క సమస్యలను పరిష్కరించాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్ డిమాండ్ చేశారు.సోమవారం కడప నగరంలోని ఓంశాంతి నగర్ లో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్యాలయం ముందు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యోగి వేమన యూనివర్సిటీ కి గత కొన్ని నెలలుగా ఛాన్సలర్ లేకపోవడంతో సమస్యలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయని, విక్రమ్ సింహపురి యూనివర్సిటీ కి రెగ్యులర్ వైస్ ఛాన్సర్ గా ఉన్న అల్లం శ్రీనివాసులు ని ప్రభుత్వం యోగి వేమన యూనివర్సిటీ ఇన్చార్జి వైస్ ఛాన్స్ లర్ గా నియమించడం వల్ల కేవలం పది రోజులకు ఒకసారి మాత్రమే యూనివర్సిటీకి వచ్చి ఏదైనా ఫైలు మీద సంతకం పెడుతూ మరుసటి రోజు వెళ్ళిపోతున్నారని, విద్యార్థులు సమస్యలను వి.సి దృష్టికి తీసుకెళ్లాలి అన్న కూడా అందుబాటులో లేకపోవడంతో సమస్యల రోజు రోజుకి పెరిగిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల యొక్క సమస్యలను వి.సి. గాలికి వదిలేసారని వారు వాపోయారు. ఇంత పెద్ద యోగి వేమన యూనివర్సిటీకి రెగ్యులర్ విసి లేకపోవడం చాలా బాధాకరమని, ఎక్కడో నెల్లూరు జిల్లాలో ఉన్న వీ.సీ ని తెచ్చి ఇక్కడ ఇన్చార్జ్ వి.సీ గా నియమించడం వల్ల సమస్యలు పెరిగిపోతున్నాయని, యోగి వేమన యూనివర్సిటీలో ఉన్న సీనియర్ అధికారులకు ఇంచార్జ్ వైస్ ఛాన్సర్ బాధ్యతలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. యోగివేమన యూనివర్సిటీకి రెగ్యులర్ వైస్ ఛాన్సర్ నియమించేంతవరకు ఇతర విద్యార్థి సంఘాలను కలుపుకొని పోరాటం కొనసాగిస్తామని వారు హెచ్చరించారు.

## ఇకనుండి మా భూములు మేమే సాగు చేసుకుంటాం.

ఏళ్ల తరబడి మా భూములను పెద్దలు అనుభవించారు.

దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం.



కడప (కదిలించే వార్త) మే 19: ప్రభుత్వం దళితులైన మాకు సాగ భూమిని కేటాయిస్తే దానిని బడ భూస్వాములు అక్రమించుకొని ఏళ్ల తరబడి సాగు చేసుకున్నారని ఇక నుండి మా భూములను మేమే సాగు చేసుకుంటామని మా భూముల లోనికి పెద్దలు వస్తే సహించేది లేదని దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు మడడలం ప్రసాద్, వెంకటేష్, రమేష్ బాబులు స్పష్టం చేశారు. సోమవారం పాత కడప దళిత రైతులతో ఆ గ్రామం నందు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప నగరంలోని చిన్నచౌక్ గ్రామ పొలం సర్వేనెంబర్ 919/1 లొ పాత కడప దళితులకు చెందిన ఏడు మందికి 1,50 ఎకరాల భూమిని 2005వ సంవత్సరంలో ప్రభుత్వం కేటాయించిందని దానికి సంబంధించిన రాజముద్ర కలిగిన పాసుపుస్తకాలు, రైతు భరోసా, ఆన్లైన్లో పేర్లు నమోదు మొదలైనవి ఉన్నాయని, ఇన్ని కలిగి ఉన్న మమ్ములను మా పొలంలోకి రానివ్వకుండా అడ్డగించుకున్నారని వారు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా మాకు చెందిన భూమిలో అగ్రవర్ణ కులాల వారు యదేచ్ఛగా వ్యవసాయం చేసుకుంటున్నారని ఇకనుండి మా పొలంలో వ్యవసాయం చేసే ప్రసక్తి లేదని మేమే మా పొలంలో శుక్రవారం నుంచి వ్యవసాయ పనులు ప్రారంభించనున్నామని తెలిపారు. తాసిల్దార్ కార్యాలయం మొదలుకొని రాష్ట్ర సచివాలయం వరకు అన్ని కార్యాలయాలలో 919/1 ను చూస్తే మాపేరే కనపడుతుందని, ఇప్పుడు కూడా మా పొలాలను మేము సాగు చేసుకోకపోతే మా కుటుంబాలకు మా జాతికి తీరని అన్యాయం పొంచి ఉందని కనుకనే మా పొలాలను మేము సాగు చేసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో, ఓబులేసు చిన్న ఓబిలేసు పెద్ద ఓబిలేసు చిన్న సుబ్బయ్య దివాకర్ వెంకట సుబ్బయ్య సంటి వీర సుబ్బయ్య వెంకటసుబ్బయ్య సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మహానాడు కార్యక్రమాలను విజయవంతం చేద్దాం

జిల్లాలో మహానాడు నిర్వహణ ప్రతిష్టాత్మకం

టిడిపి ఇంచార్జ్ రవీంద్రనాథ్ రెడ్డి



పులివెందుల (కదిలించే వార్త) మే 19: కడప పట్టణంలో చేపట్టబోయే మహానాడు కార్యక్రమాల విజయవంతం ప్రతిష్టాత్మకమైనవని పార్టీ పెద్దలు జిల్లాస్థాయి నాయకులపై ఉన్నటువంటి నమ్మకంతో అప్పగించినటువంటి బాధ్యతల విజయవంతనికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పులివెందుల టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి పేర్కొన్నారు . పులివెందుల టిడిపి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసినటువంటి కార్యకర్తల సమావేశంలో మహానాడు విజయవంతానికి నాయకులు కార్యకర్తలు అవలంబించవలసినటువంటి విధి విధానాలపై సమాలోచనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు మా రెడ్డి జోగి రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మహబూబ్ బాషా ఇతర తెదేపా శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# మహానాడు ను విజయవంతం చేయాలి

## టిడిపి నగర ఉపాధ్యక్షులు  కొండా సుబ్బయ్య




కడప (కదిలించే వార్త) మే 19: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి రాయలసీమ జిల్లాలో గాని కడప జిల్లాలో గాని ఇంతవరకు మహానాడు కార్యక్రమంలో నిర్వహించలేదు. గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు ప్రత్యేకించి రాయలసీమ ప్రజలు ఇచ్చిన మాండేటుకు ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఈసారి మహానాడు ను కడప జిల్లాలోని కమలాపురం నియోజకవర్గం లో యువ నాయకుడు ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి, ఇంచార్జి పుత్త నరసింహారెడ్డి నియోజకవర్గం లో నిర్వహించాలని ఆయన ఆదేశించడం జరిగిందని కడప టిడిపి నాయకులు కొండ సుబ్బయ్య తెలిపారు. సోమవారం సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కమలాపురం నియోజకవర్గంలోని పబ్బాపురం గ్రామం పొలంలో  పుత్తా చైతన్య రెడ్డి దరిదాపు 200 ఎకరాలు భూమిని సమీకరించి భూమి చదును చేయడం జరిగింది. మహానాడు కమిటీ ఆధ్వర్యంలో పనులు  చకచకా జరగడం ఎమ్మెల్యే చైతన్య రెడ్డి వారి టీము ప్రతినిత్యం అక్కడ ఉండి పనులు  పర్యవేక్షించడం జరుగుతుంది. రాష్ట్రంలో మునిపెన్నడు జరిగిన విధంగా కమలాపురం నియోజకవర్గం లోని పబ్బాపురంలో ఈ మహానాడు రంగ రంగ వైభవంగా జరుగుతుందని చంద్రబాబు నాయుడు శభాష్ కడప అనే విధంగా మన కడప జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా ఈ కార్యక్రమాన్ని ఎవరు వంతు వారు కష్టపడి జనాలను సమీకరించి వారికి ఎటువంటి ఇబ్బందులు జరగకుండా అన్ని విధాల దగ్గరుండి ఈ మహానాడు ను రాష్ట్ర ప్రజలు మరిచిపోని విధంగా మనందరం కృషిచేసి చంద్రబాబు నాయుడు ని ఆనందపడే విధంగా కడప జిల్లా నాయకులు కార్యకర్తలు పని చేయాలని కడప నగర టిడిపి ఉపాధ్యక్షులు కొండ సుబ్బయ్య కోరారు.

# మహిళపై దాడి చేసి ఇంట్లో సామానులు లారీ కెత్తుకుని ఇంటికి తాళం వేసిన దుండగులపై చర్యలు



కడప (కదిలించే వార్త) మే 19: కడప నగరంలోని 15 డివిజన్, శివానందపురం కాలనీ యందు రోడ్ నెంబర్ 8 లో పిచ్చమ్మ తన కూతురు వెంకటసుబ్బమ్మ ఇంట్లో నివాసం ఉండగా కొడుకు జీవనోపాదం కొరకు కోడూరులో ఉండగా కొంతమంది దుండగులు వచ్చి వాళ్లను ఇంటి నుంచి బయటికి ఈడ్చి కొట్టి నానా బూతులు తిడుతూ లారీ తీసుకొచ్చి  సామానులు మొత్తం అలాగే మా అమ్మ ను లారీలో తీసుకొని  ఎక్కడికో తీసుకెళ్లారని ఆమె బోరుణ ఏడుస్తుంది. చుట్టుపక్కవారిని విచారించగా బాల గురయ్యా కుమారులు ఇద్దరూ బాలచంద్ర, బాల కుమార్, తోపాటు మరి కొంతమంది వచ్చి సామాను వేసుకొని ఎక్కడికో  వెళ్లిపోయారని ఆమె వాపోయారు. ఆ దుండగులపై చర్యలు తీసుకోవాలని మా అమ్మ ను కాపాడాలని కొరింది.

# తెదేపా 'అధిష్టానం'... నిర్ణయమే శిరోధార్యంగా పాటించే కార్యకర్తల మనోభావాలను కాపాడండి






వరదయ్యపాలెం (కదిలించే వార్త) మే 19: తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో ఏర్పడిన అంతర్గత వ్యవహారాలను పరిష్కరించాల్సిన బాధ్యత, నిజాయితీ పనిచేస్తున్న కార్యకర్తలకు సగౌరవ స్థానాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర అధిష్టానం మీద ఉంది.ఏది ఏమైనప్పటికీ తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉన్నటువంటి సత్యవేడు నియోజకవర్గంలో కార్యకర్తల మనోభావాలను దెబ్బ తినకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర అధిష్టాన నాయకత్వానిదే.. ఎందుకంటే ఇక్కడ నాయకులు విభేదాలతో  వీడిపోతున్నా... కార్యకర్తల కేడర్ ఎప్పటికీ తెలుగుదేశం పార్టీతోనే ఉన్నారు, అంకితభావంతోనే పనిచేస్తున్నారు, అటువంటి అనేకమంది కార్యకర్తలను మానసిక క్షోభకు గురిచేస్తున్న పరిస్థితులు కూడా ఉన్నాయంటే నమ్మలేని నిజంగా నిలుస్తున్నది.ఏది ఏమైనప్పటికీ అధిష్టానం నిర్ణయమే శిరోధార్యగా భావించే అనేకమంది కార్యకర్తలు ఉన్నటువంటి ఈ సత్యవేడు నియోజకవర్గాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత తెలుగుదేశం పార్టీ అధిష్టాన నిర్ణయం మీద ఆధారపడి ఉంటుంది.తొందరలో పెద్ద ఎత్తున జరగబోతున్నటువంటి మహానాడులోగా సత్యవేడు సమస్యకు పరిష్కారం చూపి తెలుగుదేశం పార్టీలో నిజమైనటువంటి కార్యకర్తల మనోభావాలను దెబ్బతినకుండ చూసుకోవాల్సిన బాధ్యత, మీ మీద ఉందంటూ సవినయంగా తెలియజేస్తున్నాను డా, నాగరాజ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి తిరుపతి జిల్లా

# పి జి ఆర్ ఎస్   పిటీషన్లకు సకాలంలో పరిష్కారం చూపాలి జాప్యం వద్దు

**జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ ఆదేశాలు**

**జిల్లా పోలీసు కార్యాలయం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 72  పిటీషన్లు**

**జిల్లా ఎస్పీ జగదీష్**



అనంతపురం (కదిలించే వార్త) మే 19: ( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెస్సల్ సిస్టం) కు వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని.పెండింగ్లో ఉంచరాదని జిల్లా ఎస్పీ పి.జగదీష్ జిల్లాలోని పోలీసు అధికారులను ఆదేశించారు. బాధితులకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని సూచించారు అనంతపురం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఈరోజు నిర్వహించిన " కార్యక్రమంలో 72 పిటీషన్లు స్వీకరించారు. జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రతీ పిటీషనర్ తో జిల్లా ఎస్పీ మాట్లాడారు. జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పోలీసు అధికారులత మాట్లాడి పిటీషన్లకు పరిష్కారం చూపాలని ఆదేశాలు జారీ చేసిన జిల్లా ఎస్పీ ఈ  కార్యక్రమంలో మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.



# పదవీ విరమణ పొందిన కూడేరు పి.ఎస్ మహిళా హెూంగార్డుకు ఘనంగా సన్మానం

## మహిళా హెూంగార్డును సత్కరించిన జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్




అనంతపురం (కదిలించే వార్త) మే 19:సుదీర్ఘ కాలంగా జిల్లా పోలీసు శాఖకు సేవలందించి పదవీ విరమణ పొందిన కూడేరు పోలీసు స్టేషన్ మహిళా హెూంగార్డు కృష్ణవేణిను జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్  ఈరోజు ఘనంగా సన్మానించారు. జిల్లా ఎస్పీ గారు తన ఛేంబర్లో పూలమాల, శాలువలతో ఆమెను  సత్కరించారు. జిల్లా పోలీసుశాఖకు అనుబంధంగా హెూంగార్డు విధుల్లో చేరి మంచి సేవలు అందించారని ఈసందర్భంగా గుర్తు చేశారు. సుదీర్ఘకాలం పనిచేసి రిటైర్డ్ అయ్యాక శేష జీవితం సుఖమయంగా ఉండాలని.కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ఎస్ఐ జాఫర్ మరియు లు, సాటి హెూంగార్డులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**పి జి ఆర్ ఎస్  కార్యక్రమంలో206  ప్రజల  నుంచి అర్జీలు స్వీకరించాం**

**లక్ష్యాలకు అనుగుణంగా అధికారుల పని చేయాలి**

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**



పుట్టపర్తి, (కదిలించే వార్త) మే 19:ప్రజా సమస్య పరిష్కార వేదికలో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. శ్రీ సత్య సాయి జిల్లా లోని కలెక్టరేట్ లోని  అమలలో భాగంగా సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి 206  అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, అభిషేక్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, డి ఆర్ డి ఎ పి డి నరసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్  మాట్లాడుతూ 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో వచ్చే ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన వినుతులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 5వ తేదీన  ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటే ఎందుకు మొక్కలు ఎన్ని అవసరము జాబితా ని సిద్ధం చేసి ఆయా హెచ్ ఓ డి లు జిల్లా అటవీ శాఖ అధికారికి పంపవలనని తెలిపారు. స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలలో అమల లో విద్య శాఖ, ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ శాఖ, పంచాయతీరాజ్ శాఖ పెండింగ్లో ఉన్నాయని. త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. ఎంపీడీవోలకు, ఈఓపిఆర్డిల్లుకు రేపటి రోజు జిల్లా కలెక్టరేట్లోని  సమావేశ మందిరంలో పలు అంశాలపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందుకు హాజరుకావాలని తెలిపారు.  పీజీఆర్ఎస్ లో వచ్చిన వినతులను, డిఆర్ఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీవో, ప్రత్యేక శ్రద్ధ పెట్టి వాటిని పరిష్కరించవలసిందిగా ఆదేశించారు. ఈరోజు నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన వినతలు 206. 1. ఆమడగూరు మండల కేంద్రంలో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి దానిపై శ్రీ ప్రగతి విద్యానికేతన్ అనే ప్రైవేట్ విద్యా సంస్థ నిర్వహిస్తున్నారు. స్కూల్ కు సంబంధించిన అన్ని లైసెన్సులు రద్దుచేసి సదరు యజమానింపపై కఠిన చర్యలు తీసుకోవాలని.  చీకిరేవులపల్లి పంచాయతీలోని ఏ రెడ్డి వారి పల్లి గ్రామంలో నివసించు సుధాకర్ వినతుల అందజేశారు. 2. రొల్ల మండలం, దొమ్మరహట్టి గ్రామానికి చెందిన జయమ్మ. నాకు కొంత భూమి ఉన్నది బోర్లకు విద్యుత్ సరఫరా కోసం దరఖాస్తులు సమర్పించాను, ఎస్పీడీసీఎల్ వారికి  పైకం డిడి రూపంలో చెల్లించాను. ట్రాన్స్ ఫార్మర్లు, స్తంభాలు, ఇతర మెటీరియర్లు ఇప్పించి, ఆ బోర్ల నుండి వ్యవసాయం చేసుకోవడానికి సహాయం చేయవలసిందిగా వినతుల అందజేశారు. 3. తనకల్లు మండలం, మల్లు రెడ్డిపల్లి గ్రామ పొలం సర్వేనెంబర్ 861-1, విస్తీర్ణం 4.91 సాగు చేయుచున్నాను. నేను బెంగళూరుకి వలస పోయాను ఈ శ్రీరాములనే వ్యక్తి అతని పేరు మీద మాభూమి డిపట్ట చేయించుకుని ఉన్నాడు. సమగ్రంగా మా భూమిని సర్వే చేపించి నా పేరున డి పట్టా ఇవ్వవలసిందిగా కే బైరెడ్డి వినతులు అందజేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు పలు సమస్యలతో కూడిన అర్జీలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో  పరిశ్రమల శాఖ జీఎం నాగరాజు , పశుసంవర్ధక శాఖ జెడి సుభదాస్, సెరికల్చర్ పద్మావతి, సుదర్శన్, సిపిఓ విజయ్ కుమార్,  రమణ కుమార్, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి, తిపేంద్ర నాయక్, గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ ప్రతినిధి, శివ రంగ ప్రసాద్, డీఎఫ్ఓ చక్రపాణి, హౌసింగ్ పీడీ వెంకటనారాయణ, సమత, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ శ్రీదేవి, బీసీ సంక్షేమ శాఖ అధికారి నిర్మల జ్యోతి,  జోనల్ మేనేజర్ శ్రీమతి సోనీ సహానీ,ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ శ్రీదేవి, గ్రామ వార్డు సచివాలయం నోడల్ ఆఫీసర్, సుధాకర్ రెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ, ఫిరోజ్ బేగం ,  జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి సహదేవ, ఆర్ అండ్ బి ఎస్ సి ఈ సంజీవయ్య, ఉమ్మడి జిల్లా  వెంకటసుబ్బయ్య, హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్ శాఖాధికారి రామకృష్ణ, క్రీడల శాఖ అధికారి ఉదయ భాస్కర్,వివిధ శాఖల అధికారులు తదితరులుం పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమాన్నిమరిచిన కూటమి ప్రభుత్వం

## పులివెందుల మండల అధ్యక్షుడు అనిల్ కుమార్ రెడ్డి



పులివెందుల (కదిలించే వార్త) మే 19: రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు చెప్పిన మాటలు నమ్మి ప్రజలు కుటమి ప్రభుత్వానికి ఓటు  వేశారని పులివెందుల మండలం అధ్యక్షుడు అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కూటమి ప్రభుత్వం మరిచిందన్నారు.ఉచిత బస్సు ప్రయాణం కోసం మహిళలు ఎదురు చూపులు చూస్తు న్నారన్నారు.మేఘ డీఎస్సీ కోసం నిరుద్యోగులు ఎదురుచూపులు చూస్తున్నారన్నారు.నిరుద్యోగయువత 20, లక్షల ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారు. .నెలకు 1500వందల రూపాయలు వస్తాయని మహిళలు ఎదురు చూపులు చూస్తున్నారన్నారు.నెలకు 3000 వేల రూపాయలువస్తాదనినిరుద్యోగులుఎదురుచూపులు చూస్తున్నారన్నారు ప్రతి పేదవాడికి రెండు సెంట్లు ఇంటి స్థలం  ఎదురుచూపులు చూస్తున్నారు అన్నారు.ప్రజలు పనులు దొరకక పస్తులు ఉండే కాలం ఏర్పడుతుంది అన్నారు. రైతులకు ఇచ్చిన హామీ  20,000 వేల రూపాయలు పథకం అమలు చేయలేదు అన్నారు. రాష్ట్రంలో పనులు లేక చాలామంది ఇతర రాష్ట్రాలకు వలసలు వెళుతున్నారన్నారు.

# జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పీఎస్వోలకు రెండు రోజుల పాటు రిఫ్రెష్ కోర్సులు

## రిఫ్రెష్ కోర్సులు ప్రారంభించిన ఏ.ఆర్ డీఎస్పీ






అనంతపురం (కదిలించే వార్త) మే 19: జిల్లాలోని పీఎస్వోలకు( గన్ మేన్ లు) రెండు రోజుల పాటు రిఫ్రెష్ కోర్సులు ప్రారంభమయ్యాయి. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్  ఆదేశాల మేరకు నిర్వహించిన రిఫ్రెష్ కోర్సులను ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి సోమవారం ప్రారంభించారు. రెండు రోజుల పాటు స్థానిక డి.టి.సి లో ఈ కోర్సులను నిర్వహించనున్నారు. ఫిట్ నెస్ , ముందస్తు జాగ్రత్తలు, డూస్ డోంట్స్ , వెపన్ పై పరిజ్ఞానం, ఫైరింగ్ , తదితర అంశాలపై తర్ఫీదు ఇవ్వనున్నారు. విజయవాడ  విభాగం నుండీ విచ్చేసిన ఆర్ ఐ శ్రీనివాసరావు తగు మెళకువలు, సూచనలు చేశారు.  ఈకార్యక్రమంలో జిల్లాలోని పలువురు పీఎస్వోలు పాల్గొన్నారు.

# మంగళవారం అనంతపురం అర్బన్ మినీ మహానాడు

**ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో కమ్మ భవన్ లో భారీ ఏర్పాట్లు**


**పలు కీలక తీర్మానాలకు ఆమోదం తెలిపే అవకాశం**

**అధికారంలోకి వచ్చాక తొలి మహానాడు.. భారీగా తరలిరానున్న క్యాడర్**





అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) మే 19: కమ్మభవన్ వేదికగా ఈ నెల 20 వ తేదీ మంగళవారం రోజున అనంతపురం అర్బన్ నియోజకవర్గ మహానాడు జరగనుంది. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ఏర్పాట్లు చేశారు. సోమవారం మహానాడుకు సంబంధించిన టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర కమిటీ, నియోజకవర్గ నాయకులతో సమావేశం నిర్వహించారు. మహానాడులో ఎలాంటి తీర్మాణాలు చేయాలన్నది చర్చించారు. గత రెండేళ్లలో మరణించిన వారికి సంతాపం తెలపాలని నిర్ణయం తీసుకున్నారు. అర్బన్ లో చేపట్టబోయే కార్యక్రమాల గురించి తీర్మాణాలు ఉంటాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి వెల్లడించారు. పార్టీ తరుపున భవిష్యత్ లో చేపట్టబోయే వాటి గురించి అలాగే పార్టీని ఇంకా బలోపేతం చేసే అంశాల మీద చర్చించినట్టు చెప్పారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా క్యాడర్ ను సన్నద్ధం చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమం తర్వాత కమ్మ భవన్ లో మహానాడుకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించారు. పార్టీ ముఖ్య నాయకులతో కలిసి కొన్ని సూచనలు చేశారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి మహానాడు కావడంతో అర్బన్ నియోజరవర్గానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అన్ని విభాగాల వారు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపునిచ్చారు.



# బాధితులకు అండగా ఉంటాం

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి.**

**పోలీసు అధికారులను ఆదేశించిన, జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు**



రాయచోటి, (కదిలించే వార్త) మే 19:  అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు సోమవారం ""ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి  జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులకు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్ లైన్ మోసం, ప్రేమపేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకుని, తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి  పంపించాలని, ఎస్పీ  పోలీసు అధికారులను ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. సదరు  ఫిర్యాదులను  "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని, బాధితులకు అండగా ఉంటామని, జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు తెలిపారు.

# మహిళ హత్యకేసు ఛేదించిన అన్నమయ్య జిల్లా పోలీసులు




కాళ్ళు చేతులు కట్టేసి, మెడకు త్రాడు బిగించి హత్యచేసి, అత్యంత కిరాతకంగా మహిళపై పెట్రోల్ పోసి నిప్పంటించి ఆమె హత్యకు కారణమైన ముగ్గురు ముద్దాయిలు అరెస్ట్ ఎటువంటి ఆనవాళ్లు దొరకకుండా చేశారు. అయితే అత్యంత సాంకేతిక పరిజ్ఞానంతో, డాగ్ స్క్వాడ్ ద్వారా, నిందితులను గుర్తించి అరెస్ట్ చేశాం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ, శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు

(కదిలించే వార్త) మే 19: రాయచోటి, మే 19: అన్నమయ్య జిల్లా మదనపల్లి సబ్ డివిజన్ మదనపల్లి రూరల్ సర్కిల్ రామసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలోని 11/5/2025 వ తేదీన, చెంబుకూరు ఎలకపల్లి రహదారిలో ఓ మహిళ కాలిన గాయాలతో చనిపోయి ఉందని వీఆర్వో అనూష ఫిర్యాదు మేరకు, రామసముద్రం పోలీస్ స్టేషన్ లో 12/5/2025 వ తేదీన ప్రకారం, జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు, ఆదేశాల మేరకు, పోలీసులు కేసు నమోదు చేశారు. అంతట కాలిన శరీరం యొక్క కుడి చేతి మీద  వున్న పచ్చబొట్టు "యస్మిత" అన్న పేరును గుర్తించి దాని ద్వారా దర్యాప్తు చేయగా  పోలీసువారి విచారణలో హత్య కాబడ్డ మహిళ బూసిపల్లి శివమ్మ (వయస్సు 27 సం.) భర్త వెంకటరమణ, జంగాలపల్లి వేంపల్లి పంచాయతీ, మదనపల్లి మండలం గా గుర్తించారు, మదనపల్లి టౌన్, ఈశ్వరమ్మ కాలనీకి చెందిన సంతోష్ అనే వ్యక్తితో  వెళ్లిపోయిందన్న కారణముతో ఆమె మీద కక్ష పెంచుకొని, ముద్దాయిలు ఆమె కాళ్ళు, చేతులను తాళ్లతో బంధించి, త్రాడు గొంతుకు బిగించి చంపేసి, ఎటువంటి ఆధారాలు లేకుండా చేయుటకు, చనిపోయిన మహిళపైన పెట్రోల్ పోసి నిప్పంటించి అతి భయంకరంగా, అత్యంత కిరాతకంగా.. హత్య చేసిన కేసును, మదనపల్లి రూరల్ సర్కిల్ పోలీసులు ఛేధించారు. మదనపల్లి డిఎస్పీ యస్, మహేంద్ర, మదనపల్లి రూరల్ ఇన్స్పెక్టర్ ఏ, సత్యనారాయణ, రామసముద్రం యస్.ఐ. జి.రవికుమార్ మరియు వారి సిబ్బంది చాకచక్యంగా ముగ్గురు ముద్దాయిలను రామసముద్రం తాసిల్దార్ కార్యాలయం దగ్గర అరెస్టు చేశారు. వారు నిన్నటి దినం అనగా 18.05.2025 సా.5.00 గం.లకు రామసముద్రం విఆర్ఓ సమక్షంలో నేరం ఒప్పుకొని అరెస్టు కాబడ్డారు.

### అరెస్టు చేసిన ముద్దాయిల వివరాలు

(1) యం. నీలావతి (వయసు 37 సం.) భర్త మునేష్ ఏ ముని, కులం ఏకిల నాయుడు, దొమ్మసంద్ర, బెంగళూరు కర్ణాటక రాష్ట్రం, స్వస్థలం జంగాలపల్లి వేంపల్లి పంచాయతీ మదనపల్లి మండలం అన్నమయ్య జిల్లా. (2) కన్నె మడుగు గణేష్ (వయసు 25 సం.లు) తండ్రి. నాగరాజు, కులం ఏకిల నాయుడు, గుండే వారిపల్లి, నడింపల్లి పంచాయతీ, రామసముద్రం మండలం అన్నమయ్య జిల్లా. (3) హెచ్.వి.గోపాల్ (వయసు 42 సం.లు) తండ్రి లేట్, వెంకటస్వామి, కులం యస్సీ/మాల, డోర్ నెంబర్ 244, అంబేద్కర్ కాలనీ బి.హొసహళ్ళి, సజ్జాపురం, బెంగుళూరు కర్ణాటక రాష్ట్రం.  పై ముగ్గురిని అరెస్ట్ చేసి హత్యకు ఉపయోగించిన రెండు లీటర్ల పెట్రోల్ బాటిల్స్ రెండింటిని, ఒక మోటార్ సైకిల్ ను స్వాధీనపరచుకోవడం జరిగింది, ముద్దాయిలను స్వాధీన పరుచుకున్న వస్తువులను పుంగనూరు న్యాయస్థానం వారి ముందు హాజరు పరుస్తాం. ఎటువంటి ఆధారాలు, ఆనవాళ్లు లేకుండా వివాహిత మహిళను హత్య చేసిన దుండగులను అతి చాకచక్యంగా, టెక్నికల్ టీం, డాగ్ స్క్వాడ్ వారి సహకారంతో కేసును ఛేధించడం జరిగిందని, అతి తక్కువ సమయంలో ఈ కేసు ఛేదించిన మదనపల్లి డిఎస్పి, మదనపల్లి రూరల్ సీఐ, రామసముద్రం ఎస్ఐ, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు  అభినందించారు.

## భూమిపూజ చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ



కడప **(కదిలించే వార్త) మే 20:** కడప పట్టనంలోని ఆర్ట్స్ కాలేజ్ సమీపంలో '4 స్టార్టప్ కడప ఎంట్రప్రెన్యూర్‌షిప్ సెంటర్" నిర్మాణానికి పోలిట్ బ్యూరో సభ్యులు కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు రెడ్డప్ప శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే మాధవి రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి తో కలిసి భూమిపూజ చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు కడప ఇంచార్జి మంత్రి సవితమ్మ ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ కడప నగరాన్ని పారిశ్రామికంగా, ఆర్థికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంమని , ఈ కేంద్రం యువతకు ఆవిష్కరణలు, స్టార్టప్‌ల అభివృద్ధి, ఆర్థిక స్వావలంబనకు నూతన అవకాశాలు కల్పిస్తుందన్నారు. చిన్న, మధ్యతరహా వ్యాపారాలు, ఫ్రీలాన్సింగ్, పరిశ్రమలు అభివృద్ధి చెందేందుకు ఇది ప్రధాన వేదికగా నిలుస్తుందని అన్నారు.కడప యువతకు ఆర్థిక స్వావలంబన, ఆవిష్కరణలకు మార్గదర్శకంగా నిలిచే ఈ స్టార్టప్ సెంటర్, ప్రాంతీయ అభివృద్ధికి, యువత ప్రతిభకు నూతన దారులు తీసుకువస్తుందని మంత్రి సవితమ్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్,చేరుకూరి శ్రీధర్ , అదనపు కలెక్టర్, వివిధ శాఖల అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సర్వప్రాణుల సేవయే సర్వేశ్వరుని సేవ





అనంతపురం**(కదిలించే వార్త) మే 20:** సృష్టిలో మానవులే కాకుండా అన్ని ప్రాణులకు సేవ చేయడమే నిజమైన సర్వేశ్వరుని సేవయని అన్ని ప్రాణులను కాపాడినప్పుడే సమతుల్యం ఏర్పడుతుందని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డా విజయ సాయికుమారు అన్నారు. స్వతహాగా జంతు ప్రేమికురాలైన సాయి ట్రస్ట్ అధ్యక్షుడు మాతృమూర్తి వై రుక్మిణి స్పందించి వివిధ ప్రాంతాలలో మూగ జీవుల కొరకు ఏర్పాటు చేసిన 10 మంచి నీటి తోట్టేలకు ఆమె ఆర్థిక సహాయం అందించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూగ జీవాలు ఎండ తీవ్రతకు తట్టుకోలేక ఇబ్బంది పడుతున్నాయని వాటి నీడ వసతి కొరకు నీటి తొట్టెలను ఏర్పాటు చేసామని ఇలా ప్రతి ఒక్కరు తమకు చేత నైనంతలో జంతువుల కొరకు నీటి తొట్టెలను ఏర్పాటు చేయాలనీ ముఖ్యంగా ప్రతి అపార్ట్ మెంట్ పై భాగాన నీటిని ఉంచితే ఆ నీటిని పక్షులు త్రాగి సేద తీరుతాయని ఆమె చెప్పారు.

## ఏపీలో గర్భిణీ స్త్రీలకు శుభవార్త.. ఎన్టీఆర్ బేబీ కిట్లు పథకం తిరిగి పునరుద్ధరణ

51 కోట్ల 14 లక్షల 77 వేలు నిధులు విడుదల. ఒక్కో కిట్ కు 1410/- ఖర్చు పెట్టనున్న ప్రభుత్వం

**(కదిలించే వార్త) మే 20:** ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్టీఆర్ బేబీ కిట్ పేరుతో ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రసవం అయిన తల్లులకు కిట్లు అందించనున్నారు. 2016లో ఈ ఎన్టీఆర్ బేబీ కిట్ పథకం ప్రారంభించారు. అయితే 2019 తరువాత బేబీ కిట్ పథకం ఆగిపోయింది బేబీ కిట్ పథకంలో ఏమేమి ఉంటాయి.. బేబీ కిట్‌లో దోమతెర, దుప్పటి, స్లీపింగ్ బెట్, యాంటీసెప్టిక్ లోషన్‌తో పాటుగా నాప్‌కిన్, డైపర్లు, షాంపూ వంటి 11 రకాల సామాగ్రి ఉంటుంది. ఈ కిట్‌లు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించిన తల్లులకు, ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యే సమయంలో ఉచితంగా అందజేస్తారు.

## నిశ్చితార్థ వేడుకలకు హాజరైన ఉమామహేశ్వర నాయుడు, తిప్పేస్వామి



కళ్యాణ్ దుర్గం **(కదిలించే వార్త) మే 20:** అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం మున్సిపాలిటీకి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు రేవన్న ఆహ్వానం మేరకు వారి కుమార్తె దివ్యశ్రీ విత్ ప్రవీణ్ ల నిశ్చితార్థ వేడుకల్లో పట్టణంలోని పద్మావతి గోవిందరాజుల కన్వెన్షన్ హాల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాదినేని ఉమామహేశ్వర నాయుడు, బోయ తిప్పేస్వామి ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి తలారి సత్తి, పరంధామరెడ్డి, బొజ్జన్న, రాము,అక్కులప్ప,కొంగర అంజి, చంద్ర,తదితరులు పాల్గొన్నారు.


## జిల్లాలో ఎల్లో అలర్ట్ వాతావరణ శాఖ ప్రకటించింది

జిల్లా కలెక్టర్

పుట్టపర్తి, **(కదిలించే వార్త) మే 20:** జిల్లాలో ఎల్లో అలర్ట్ వాతావరణ శాఖ ప్రకటించింది అని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ సోమవారం ప్రకటనలో తెలిపారు.జిల్లా వర్షసూచన ఈదురుగాలులతో వడగళ్ల వర్షం కురిసే అవకాశం ఉంది ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు.

## విద్యాహక్కు చట్టం ద్వారా అడ్మిషన్లు దరఖాస్తు ఆఖరి తేదీ నేడే!

**ప్రైవేట్ పాఠశాలల్లో పేదలకు ఉచితంగా 25% సీట్లు.. ఒకటవ తరగతి నుంచే ఐబీ, సిబిఎస్సి, స్టేట్ సిలబస్ లో చదువుకునే అవకాశం.**




అనంతపురం **(కదిలించే వార్త) మే 20:** నేటితో ముగుస్తున్న ఆన్ లైన్ దరఖాస్తు గడువు. మే 20 నుంచి 24 వరకు గ్రామ సచివాలయాల్లో దరఖాస్తుల పరిశీలన. మే 29న లాటరీ ద్వారా విద్యార్థుల ఎంపిక. జూన్ 8న విద్యార్థులు దరఖాస్తు చేసుకున్న పాఠశాలకు అడ్మిషన్ల ఖరారు.

## అనంతపురం పట్టణ వ్యాపారస్తులకు ముఖ్య విజ్ఞప్తి

అనంతపురం **(కదిలించే వార్త) మే 20:** అనంతపురము నగరంలో వ్యాపారము నిర్వహిస్తున్న ధూకాణాదారులు వారి యొక్క షాపురూములో తయారైన వ్యర్థాలను వారి షాపు ముందే పడివేయటం గమనించడం జరిగినది. దినివలన ఆనంతపురము నగరములో అపరిశుభ్రత పరిస్థితులు నెలకొనడమే కాకుండా ప్రజల యొక్క ఆరోగ్యం పైన కూడా ప్రభావం చూపుతున్నది, ఇలా విచ్చలవిడిగా వీధులలో చెత్తను పడివేయడం పై ఇంతకు మునుపే పలుసార్లు అందరి ధూకాణాదారులను హెచ్చరించడం జరిగినది. అలాగే వ్రాతపూర్వముగా కూడా తెలియచేసినప్పటికీ ఏమాత్రం మార్పు కనిపించుటలేదు. కావున రేపటినుండి ఎవరైతే వారి షాపులనందు చెత్తను బుట్టలు పెట్టుకోకుండా చెత్తను బయట పడివేస్తారో వారిపైన ఫైన్స్/అపరాధ రుసుములు విదించడం జరుగును. ఇందుకు ప్రతి వార్డు పరిదిలో టీములను ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఎటువంటి పరిస్థితిలోను చెత్త బయట వేసే వారిని ప్రజారోగ్యం దృష్ట్యా సహించేది లేదని, అపరాద రుసుమును తప్పనిసరిగా విదిస్తామని తెలియజేయడమైనది.

## వారిపై స్పెషల్ ఫోకస్ పెట్టండి.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లేఖ..

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో అంతర్గత భద్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీకి ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లేఖ రాశారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం రాష్ట్రంలో ఉగ్రవాద కదలికలపై నిరంతర అప్రమత్తత అవసరమని, తీర ప్రాంత జిల్లాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రోహింగ్యాలు, ఉగ్రవాద సానుభూతిపరులు, స్లీపర్ సెల్స్ ఉనికిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. దేశ, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, జాతీయ భద్రతను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉగ్రవాద కదలికలు, వారి సానుభూతిపరుల జాడలపై అప్రమత్తంగా ఉండాలని లేఖలో పేర్కొన్నారు. విజయనగరంలో ఒక యువకుడికి ఐసిస్‌తో సంబంధాలున్నాయని, పేలుళ్లకు కుట్ర పన్నిన విషయాన్ని తెలుగు రాష్ట్రాల నిఘావర్గాలు గుర్తించి అరెస్టు చేసిన క్రమంలో రాష్ట్ర పోలీసులు మరింత కట్టుదిట్టమైన చర్యలకు ఉపక్రమించాలన్నారు. ఉగ్రవాద సానుభూతిపరులు, స్లీపర్ సెల్స్, అక్రమ వలసదారులు, రోహింగ్యాల ఉనికిపై, అలాంటి వారి కదలికలపైనా అన్ని జిల్లాల అధికారులు

# మెడికల్ కళాశాలలో విద్యార్థుల మెస్ బిల్లులు పక్కదావ

ఎంక్వయిరీ కమిటీలో బయట కళాశాల వారిని వేయకుండా సొంత కళాశాల వారిని వేసుకొని మేనేజ్ చేస్తున్న ప్రిన్సిపల్

ఎంక్వైరీ కమిటీ వేసి పది రోజులైనా ఇంతవరకు నివేదిక అందలేదా??

విద్యార్థుల మెస్ బిల్లులు అకౌంటెంట్ ఖాతాలోకి వేసుకున్నారని తెలిసిన ఇంతవరకు పోలీస్ కంప్లైంట్ ఇవ్వని ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది

పర్సనల్ అకౌంట్ కు జమ చేసిన డబ్బులు ఆ ఖాతా ఎవరిది అన్నది బయట పెట్టాలి

మెడికల్ కళాశాలలో ఇలా జరుగుతుందని ప్రశ్నిస్తున్న వార్డెన్లను భయపెడుతున్న ప్రిన్సిపాల్

విద్యార్థులతో మెస్ బిల్లులు చెల్లించుకుని 15 రోజులపాటు అన్నం మరియు సంవత్సరం నుండి స్నాక్స్ పెట్టకుండా ఉన్న మెడికల్ కళాశాల

విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించి, మెస్ బిల్లులు స్వాహా చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

మెడికల్ కళాశాలలో ఇంత జరుగుతున్న పోలీసులకు ఎందుకు కంప్లైంట్ ఇవ్వలేదు???

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఎదుట ఆందోళన




**(కదిలించే వార్త) మే 19:**అనంతపురం అర్బన్: మే 19:అనంతపురం నగరంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యార్థుల మెస్ బిల్లులు దాదాపు 20 లక్షలకు పైబడి స్వాహా చేసిన ఇంతవరకు పోలీసులకు కంప్లైంట్ ఇవ్వకుండా నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఈరోజు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి హనుమంతురాయుడు కుళ్లాయిస్వామి మాట్లాడుతూ కరువు జిల్లాకు ఎంతో చరిత్ర కలిగి ఎంతో మంది విద్యార్థి నాయకుల ఉద్యమ ఫలితంగా జిల్లాకు వచ్చిన ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యార్థుల మెస్ బిల్లులు స్వాహా చేయడం దారుణమని మండిపడ్డారు. వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న తరుణంలో వాళ్లకు నచ్చిన ఆహారాన్ని తినడానికి ప్రతినెల ఒక్కొక్క విద్యార్థి 4000 రూపాయల నుంచి 6000 రూపాయల వరకు చెల్లించి మెస్ ఏర్పాటు చేసుకుంటున్నారు, విద్యార్థులు డబ్బులు చెల్లించడానికి మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ సపరేట్గా ఒక అకౌంటెంట్ ని ఏర్పాటు చేసి లావాదేవాలు చూస్తుండేవారు, అక్కడున్న అకౌంట్లో విషయంలో ఏమాత్రం తెలియకుండా అంతా తానై చూసుకుంటున్నారు, విద్యార్థులకు గత కొన్ని రోజుల క్రితం మెస్ లో ఆహారం మరియు సంవత్సరం నుండి స్నాక్స్ అందకపోవడంతో విద్యార్థులు ప్రశ్నించారు విషయం వెలుగులోకి రావడంతో పూర్తిగా సమాచారం సేకరిస్తే విద్యార్థులు అకౌంటెంట్ కి డబ్బులు చెల్లించిన అక్కడ పనిచేస్తున్న అకౌంటెంట్ తమ పర్సనల్ అకౌంట్ లోకి డబ్బులు వేపించుకొని కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించకపోవడంతో వాళ్లు సరుకులు నిలుపుదల చేశారు, అకౌంటెంట్ విద్యార్థుల నుండి డబ్బులు వేపిచ్చుకున్న పర్సనల్ అకౌంట్ నెంబర్ ఎవరిదని బయటపెట్టాలని డిమాండ్ చేశారు, ఇంత జరుగుతున్నా మెడికల్ కళాశాలలో పోలీసులకు ఎందుకు కంప్లైంట్ ఇవ్వలేదని మండిపడ్డారు, గతంలో కూడా ఇదే కళాశాలలో విద్యార్థినికి సంబంధించిన లాప్టాప్ మొబైల్ పోయినా కూడా కంప్లైంట్ ఇవ్వకుండా నిర్లక్ష్యంగా ఉంటున్నారు,, ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఒక సమస్యపై విచారణకు ఆదేశిస్తే పక్కనున్న కళాశాల సిబ్బందిని లేకుంటే రాష్ట్రస్థాయి సిబ్బందిని విచారణలో వేస్తారు కానీ ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గుట్టు చప్పుడు కాకుండా తమ కళాశాల సిబ్బందిని ఎంక్వయిరీ కమిటీలో వేసి వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ నిజానిజాలు బయటకు రాకుండా చూస్తూ మొదటి కమిటీ వదిలేసి మరి రెండవసారి కమిటీ వేయడం ఆశ్చర్యానికి గురిచేస్తుందని పేర్కొన్నారు మెడికల్ కళాశాలలో అకౌంటెంట్ విద్యార్థినిలను మీరు బయటకు చెబితే మీ మార్కులు మా దగ్గర ఉంటాయి మీ ఇంటర్నల్ మా దగ్గర ఉంటాయి మీరు మెస్ బిల్లులలో స్వాహా జరగలేదని బయటకు తెలపాలని లేకుంటే మీకు భవిష్యత్తు ఉండకుండా పోతుందని మెడికల్ విద్యార్థినిలను భయపెట్టడం సరైనది కాదని మండిపడ్డారు..విచారణ కమిటీ నియమించి తొమ్మిది రోజులు గడుస్తున్న నివేదిక ఎందుకు అందలేదని ప్రశ్నించారు,, తక్షణమే మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఈ సంఘటన పైన పోలీస్ కంప్లైంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా ఎంతో చరిత్ర గలిగినటువంటి మెడికల్ కళాశాలలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్రస్థాయి వైద్య అధికారులతో తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే వైద్య విద్యను కొనలేక చాలామంది విద్యార్థులు విద్యకు దూరమవుతున్న తరుణంలో ఇలాంటి సంఘటనలు వైద్య కళాశాలలో జరిగితే విద్యార్థులు చేరడానికి కూడా సమూహంగా ఉండరు కావున తక్షణమే ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు అదేవిధంగా మెస్ బిల్లులు తమ పర్సనల్ అకౌంట్ లోకి వేసుకొని స్వాహా చేసిన వారి పైన తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో త్వరలో రాష్ట్రస్థాయి అధికారులు కూడా కలిసి సమస్యను తెలియజేసి ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శిలు వెంకట్ నాయక్ చందు నగర అధ్యక్షులు మంజునాథ్ నగర కోశాధికారి నాని నగర సహాయ కార్యదర్శి సమీర్ నాయకులు పవన్ బాబ్జాన్ ప్రవీణ్ కార్తీక్ తౌసిఫ్ ఉమేష్ సుభాష్ సుభాహన్ యశ్వంత్ సోమేశ్ యోగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పలుమార్లు అందే పిజిఆర్ఎస్ పిటిషన్ లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్





అనంతపురం, **(కదిలించే వార్త) మే 20:**ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలుమార్లు అందే పిటిషన్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూమ్ అధికారులు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) సిబ్బంది, కలెక్టరేట్లో అర్జీలు రాసేవారు, ఆన్లైన్లో అప్లోడ్ చేసే సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీలను అందించేందుకు వచ్చే అర్జీదారుల ఆధార్ నెంబర్ ద్వారా గతంలో వారు ఎన్ని సార్లు పిటిషన్లు అందించేందుకు వచ్చారో పరిశీలించాలన్నారు. వారు పలుమార్లు పిటిషన్లు అందించి ఉంటే ఆ వివరాలను ఎండార్స్మెంట్ తో సహా ప్రింట్ అవుట్ తీసి అర్జీలు రాసే వారి వద్దకు పంపించాలన్నారు. వారు రాసిన అర్జీతోపాటు ఆ వివరాలను కూడా జతచేసి అధికారుల వద్దకు పంపినప్పుడు గతంలో ఇచ్చిన అర్జీలు ఎందుకు పరిష్కారం కాలేదో పరిశీలించేందుకు వీలుంటుందన్నారు ఈ ప్రక్రియను తప్పనిసరిగా సంబంధిత సిబ్బంది పాటించాలన్నారు. అలాగే వారు ఇచ్చిన పిటిషన్ కు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ పూర్తయిన వెంటనే మెసేజ్ వెళుతుందని,దాంతో పాటుగా అక్నాలెడ్జ్మెంట్ ను వాట్సప్ ద్వారా వారి ఫోనుకు పంపించాలన్నారు. పిజిఆర్ఎస్ అర్జీ రాసేటప్పుడు గతంలో పిటిషన్ ఇచ్చారా, దాని రసీదును తీసుకురావాలని, పాత పిటిషన్ ల అక్నాలెడ్జిమెంట్ కావాలని అడగాలన్నారు. ఇంతకుముందు ఇచ్చిన అర్జీకి సంబంధించిన రసీదు ముఖ్యమని అర్జీదారులకు తెలపాలని, రసీదు తీసుకువచ్చి చూపిస్తే వారి సమస్యను పరిష్కరించేందుకు వీలుంటుందని వారికి తెలియజేయాలన్నారు. రానున్న సోమవారం తాను అర్జీలు రాసే సిబ్బంది వద్దకు వచ్చి వారు ఏ విధంగా అర్జీదారులతో వ్యవహరిస్తున్నారో నేరుగా పరిశీలించడం జరుగుతుందన్నారు. నగరపాలక సంస్థకు సంబంధించి ఫిర్యాదులు ఎక్కువగా అందుతోందని, వాటిని సకాలంలో పరిష్కరించాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులు ఉదయం 6 గంటల నుండి నగరంలో పారిశుద్ధ్యపనులు ప్రారంభించాలన్నారు. కొందరు కార్మికులు సంబంధిత సెక్రటరీల ఆదేశాలను లెక్క చేయటం లేదని అలాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి తగు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే నగరంలోని కెనాల్స్ డీసెల్టింగ్ చేపట్టాలని, సమస్యాత్మక ప్రాంతాల్లో ముందుగానే చేయించాలన్నారు. వర్షం పడినప్పుడు వర్షం నీరు ఎక్కడ ఎక్కువ నిలబడుతుందో చూసి అందుకు గల కారణాలను పరిశీలించి అవి నీరు నిలవకుండా తగు చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి జిల్లా యంత్రాంగం జారీ చేసే అలెర్ట్స్ ను ప్రతి అధికారికి వెళ్లాలని, అది వారి గ్రూపుల్లో వాటిని షేర్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల,డిటిసి వీర్రాజు, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, మున్సిపల్ కమిషనర్ బాలస్వామి వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ ,కమాండ్ కంట్రోల్ రూమ్, పిజిఆర్ఎస్ మరియు డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి.

కాలం చెల్లిన వాహనాలను వేలం వేయాలి.

ప్రభుత్వ నిబంధనలను అనుసరించి మాత్రమే సాధారణ బదిలీలు చేపట్టాలి.

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్.






అనంతపురం,**(కదిలించే వార్త) మే 20:** పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు.అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ జి.రామకృష్ణారెడ్డి, డిప్యూటీ కలెక్టర్ లు రామ్మోహన్, తిప్పేనాయక్, ఆనంద్, వ్యవసాయ శాఖ జేడి ఉమా మహేశ్వరమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులుపాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజల నుంచి 460 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారులు నుండి స్వీకరించిన అర్జీల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సదరు అర్జీలను నిర్ణీత గడువులోగా అర్జీదారుడు సంతృప్తి చెందేలా నాణ్యతగా పరిష్కరించాలన్నారు.ప్రతి అర్జీని సమగ్రంగా పరిశీలించి వాటిలో పేర్కొన్న సమస్యలపై ఆచారణాత్మకమైన పరిష్కారం కలిగేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే కార్యాలయాలకు విచ్చేసే ప్రజలతో సైతం మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి మాత్రమే సాధారణ బదిలీలు చేపట్టాలి. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సాధారణ బదిలీలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేసి,సాధారణ బదిలీలు చేపట్టాలని ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ,ఆ ఉత్తర్వులలోని నిబంధనలను అనుసరించి మాత్రమే జిల్లా అధికారులు తమ పరిధిలోని ఉద్యోగులను బదిలీ చేయాల్సి ఉంటుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా ఉత్తర్వులలోని నిబంధనలను ఏమాత్రం అతిక్రమించరాదన్నారు.

**కాలం చెల్లిన వాహనాలను వేలం వేయాలి.**

వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో నిరుపయోగంగా ఉన్న కాలం చెల్లిన వాహనాలను నిబంధనలను అనుసరించి వేలం వేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఇందుకు సంబంధించి జిల్లా రవాణా కమిషనర్ కు అధికారులు లేఖలు రాస్తే వాటికి అనుగుణంగా మోటార్ వాహన ఇన్స్పెక్టర్లను ఆయా కార్యాలయాలకు పంపుతారన్నారు. వాహనాలు ఉంచిన లోకేషన్ సైతం డి టి సి కి తెలియజేయాలన్నారు. వారు ఆ కార్యాలయంలోని వాహనాలను పరిశీలించి వాటి స్థితిగతులపై నివేదిక అందిస్తారని సూచించారు. అలాగే కార్యాలయంలోని పనికిరాని ఈ వేస్టేజ్ మరియు ఇతర సామాగ్రిని సైతం నియమ నిబంధనల మేరకు వేలం వేయాలని, అందుకు సంబంధించి వారి శాఖలకు చెందిన ఉన్నతాధికారుల నుంచి అనుమతి పొందాలన్నారు. వేలం వేసిన అనంతరం సంబంధిత రికార్డుల్లో వివరాలను పొందుపరచి ఆ రికార్డుల నుంచి వాటిని తొలగించాలన్నారు. ఈ ప్రక్రియను జూన్ 20వ తేదీ లోపు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ రామచంద్ర రెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, డిసిఓ అరుణకుమారి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిఎండబ్ల్యూఓ రామ సుబ్బారెడ్డి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, హౌసింగ్ పీడీ శైలజ, సిపిఓ అశోక్ కుమార్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, సర్వే ఏడి రూప్ల నాయక్, జిల్లా మలేరియా అధికారి ఓబులు, డ్వామా పిడి సలిం భాష, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, డిఈఓ ప్రసాద్ బాబు, సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు,డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్,డిటిసి వీర్రాజు, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి సోషల్ వెల్ఫేర్ జేడి రాధిక, ,డి టి డబ్ల్యూ ఓ రామాంజనేయులు, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలి

- : జిల్లాలో 20 చెరువులు 100 శాతం నిండాయి

- : మరో 20 చెరువులు 75 శాతం నిండాయి

- : పరిసర ప్రాంత ప్రజలు మరియు ఆయకట్టు పరివాహక గ్రామాల ప్రజలు అనునిత్యం అప్రమత్తంగా ఉండాలి.. అత్యవసర పరిస్థితులలో తప్ప బయటకు రాకూడదు

- : అత్యవసర పరిస్థితులలో సహాయం కోసం జిల్లా కలెక్టర్ గారి కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ కు 8500292992 కాల్ చేయాలి

- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



అనంతపురం, **(కదిలించే వార్త) మే 20:** భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తెలిపారు. భారీ వర్షాల వల్ల జిల్లాలో 20 చెరువులు 100 శాతం నిండాయన్నారు. మరో 20 చెరువులు 75 శాతం నిండాయన్నారు. కనుక పరిసర ప్రాంత ప్రజలు మరియు ఆయకట్టు పరివాహక గ్రామాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితులలో తప్ప బయటకు రాకూడదని సూచించారు. - అత్యవసర పరిస్థితులలో సహాయం కొరకు జిల్లా కలెక్టర్ గారి కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ కు 8500292992 కాల్ చేసి వివరాలు తెలపాలన్నారు. 100 శాతం నిండిన చెరువుల వివరాలు.. బెలుగుప్ప మండలం బీజకుండరి ఎంఐ ట్యాంక్ (సీర్పి) - గార్లదిన్నె మండలంలోని పెనకచర్ల, ఎర్రగుంట్ల, కోటంక. - గుత్తి మండలంలోని గుత్తి ఎంఐ ట్యాంక్ (ఆర్‌పేటి), మామడురు ట్యాంక్, ములవాని చెరువు, బ్రాహ్మణపల్లి ఊర చెరువు. - గుంతకల్లు మండలంలోని నాగసముద్రం ఎంఐ ట్యాంక్, రాగులపాడు చెరువు, ఊర చెరువు. - పామిడి మండలంలోని అనుంపల్లి ఎంఐ బిగ్ ట్యాంక్, బూదవాని చెరువు, పాళ్యం ఎంఐ ట్యాంక్, సూరకాయలపేట చెరువు. - పెద్దవడుగూరు మండలంలోని చిత్రచేడు ఎంఐ ట్యాంక్. - రాప్తాడు మండలంలోని గొందిరెడ్డిపల్లి ట్యాంక్. - వజ్రకరూరు మండలంలోని పల్లెచెరువు, జిల్లేదార్ చెరువు, చెట్టికుంట చెరువులు పూర్తిగా 100 శాతం నిండాయి. 75 శాతం నిండిన చెరువుల వివరాలు.. - అనంతపురం రూరల్ పరిధిలోని కామారుపల్లి ట్యాంక్, కురుగుంట ట్యాంక్, కొడిమి, పాముదాయి ట్యాంక్. - ఆత్మకూరు మండలంలోని మదిగుబ్బ ట్యాంక్, తోపదుర్తి బిగ్ ట్యాంక్. - బుక్కరాయసముద్రం మండలంలోని అనంతసాగర్ (అనంతపురం) ట్యాంక్, చెన్నంపల్లి చిన్నకృష్ణమ్మ ట్యాంక్, కెకె.అగ్రహారం ట్యాంక్. - గుంతకల్లు మండలంలోని పికె.చెరువు, వైటి.చెరువు ఎంఐ ట్యాంక్. - పామిడి మండలంలోని రామగిరి ట్యాంక్. - రాప్తాడు మండలంలోని బుక్కచెర్ల ట్యాంక్, ఊరుముందర చెరువు (బండమీదపల్లి ట్యాంక్). - ఉరవకొండ మండలంలోని బూదిగవి ట్యాంక్. - విడపనకల్లు మండలంలోని డొనేకల్ ట్యాంక్, హావళిగి ఆనికట్ స్కీం. - వజ్రకరూరు మండలంలోని భూమిరెడ్డికుంట, దాసప్పకుంట, జె.రామాపురం ఎంఐ ట్యాంక్ 75 శాతం నిండాయన్నారు. ఆయా పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## తెలంగాణ ప్రతిబింబం జానపద కళారూపం




తెలంగాణ జన జీవితంతో పెనవేసుకున్న జానపద కళారూపం పిట్టల దొర. సమాజంలో మంచిని చెప్తూ, చెడును వ్యంగ్యంగా ప్రశ్నిస్తూ, సమాజాన్ని మేల్కొలిపే నిజమైన వైతాళికులు ఈ తుపాకీ రాములు .. ఈ జానపద కళారూపాన్ని బుడిగెజంగాలు ప్రదర్శించేవారు. మొదటగా కూచిపూడి బాగవతులు ఈ జానపద వృత్తిని ఆశ్రయించి జీవనం కొనసాగించారు. నాటి తెలంగాణ సమాజంలో ప్రగల్భాలు పలికేవారు తరచూ తారసపడే రోజుల్లో ఇలాంటి కోతల రాయుళ్లను ఎండగట్టి, వారి నిజస్వరూపాన్ని బహిర్గతం చేసేవారు. ఇలాంటివాళ్లను చూసి నవ్వుకోవడం సమాజానికి పరిపాటి. కానీ, వారు చెప్పే విషయాలను విని కొందరైనా ఆలోచించే వ్యక్తులు లేకపోలేదు. చాలా జానపద కళారూపాల్లో హాస్యం పోషించబడుతుంది. కొంతైనా బూతు లేకపోతే కవిత్వాన్ని తిరస్కరించేవారు కూడా లేకపోలేదు. అలాంటిది జానపద కళారూపాల్లో హాస్యానికి ప్రత్యేకమైన స్థానం కల్పించారు జానపదులు. తోలుబొమ్మలాటలో, వీధి భాగవతాల్లో, జంగం కథల్లో, హరికథల్లో హాస్యాన్ని పోషించడానికి ప్రత్యేకమైన పత్రాలుండేవి. ఈ తుపాకీ రాముడి జానపద కళారూపంలో వేషధారణ కూడా ప్రత్యేకంగా ఉంటుంది. చారిత్రక నేపథ్యంగా చూసినా, సమాజ సంస్కృతి, సంప్రదాయబద్ధంగా చూసినా ఈ జానపద కళారూపం వాటిలో ప్రతిబింబిస్తుంది. తుపాకీ రాముని వేషం ధరించేవారు ఖాకీ రంగు ప్యాంటు, అదే రంగు పాత చొక్కా, తల మీద ఇంగ్లీషువాళ్లు ధరించే టోపి, భుజం మీద కర్ర తుపాకీ, ఎడమ భుజానికి జోలె వేసుకొని, ఒక కాలు ప్యాంటు చివరను పైకి మడుస్తారు. కొంత మంది వేషంలో చిరిగిన మేజోళ్లు, పాత బూట్లు తొడుక్కొని, జేబులో బీడీలు పెట్టిన సిగరెట్ ప్యాకెట్టు పెట్టుకొని విచిత్రమైన వ్యక్తిలా సమాజానికి కనిపిస్తారు. దాదాపు తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఈ తుపాకీ రాములు కనిపిస్తారు. పూర్వ కాలంలో 'వెంకట్రాముడు' అనే బుడిగె జంగం కళాకారుడు ఈ తుపాకీ రాముడి వేషం ధరించి సమాజంలో తనకంటూ గొప్ప స్థానాన్ని ఏర్పరుచుకున్నాడు. ఈ జానపద కళారూపంలో వేషం వేసే ప్రతి ఒక్కరిని 'తుపాకీ వెంకట్రాముడు' అని పిలవడం పరిపాటిగా మారింది. రాన్రాను విభిన్న పాటాంతరాల సమన్వయంతో 'వెంకట' అనే పదం జారిపోయి తుపాకీ రాముడిగా వ్యవహారమైంది. ఈ తుపాకీ రాముడు జానపద కళారూపం వైయుక్తిక కళారూపం. ఒక్కరే ఈ కళారూపాన్ని ప్రదర్శిస్తారు. తన దగ్గర ఉన్న కర్ర తుపాకీతో కాకులు మొదలైన పక్షులకు గురిపెట్టి 'ఢాం' అని నోటితో శబ్దం చేస్తూ అందరినీ నవ్విస్తుంటాడు. కాబట్టి, క్రమేణా అతన్ని 'పిట్టల దొర' అని పిలవటం మొదలైంది. తెలంగాణ సమాజంలో 'లత్కోర్ సాబ్' అనే పేరుతో కూడా ఈ జానపద కళారూపం ప్రసిద్ధి. ఈ తుపాకీ రాముడు తన ప్రసంగాన్ని యుద్ధ పరాక్రమంతో మొదలుపెట్టి, దేశాన్ని పాలించే రాజు వద్ద ఉన్న మంత్రులను పరిచయ వాక్యం చేస్తాడు. అందరికంటే తానే రాజుకు అత్యంత సన్నిహితుడినని, రాజు తన సలహా తీసుకోకుండా ఏ పని తలపెట్టడని, తను లేకుంటే రాజుకు ఏ పని చేతకాదని చెప్పుకొంటాడు. తాను గల్లా వసూలుకు బయల్దేరానని, ప్రజలందరికీ 'బంగ్లా'లు కట్టిస్తున్నానని, తన బంగ్లా (బంగళా) వద్ద ప్రజలకు విందు ఏర్పాటుచేశానని, ఆ విందు ఏర్పాట్లను వివరిస్తాడు. తన వద్ద ఉన్న బంగారాన్ని కుక్క ముడితే బావిలో పారేశానని, మీకు కావాలంటే మేలు రకానికి వడ్లను పంపిస్తానని, తన వద్ద ఉన్న వరి రకాలను చెప్తుంటాడు. తన అత్త పెండ్లి కోసం గల్లా వసూలు చేస్తున్నానని, దేశంలోని గొప్ప గొప్పవాళ్లు తన అత్తపెండ్లికి వస్తున్నారని, పెండ్లి ఏర్పాట్లు గొప్పగా చేస్తున్నానని చెప్తాడు. కాబట్టి ఊళ్లోవాళ్లంతా వెంటనే ఇంటికి మానెడు ధాన్యం కొలవాలని పురమాయిస్తాడు. హాస్యం పండించే విధంగా పైన పేర్కొన్న ఘట్టాలకు సంబంధించిన మాటలు వల్లిస్తూ, వాచికానికి అనుగుణమైన ఆంగికాన్ని అభినయిస్తాడు. ఈ వేషానికి సంబంధించిన ప్రసంగ పాతానికి మించి, ప్రజల మెప్పు పొందటంలో విజయం సాధిస్తాడు. తుపాకీ రాముడు తన ప్రతాపాన్ని నవ్వు పుట్టించే విధంగా చాటుకుంటాడు. ప్రజలకు తాను కట్టించే బంగ్లాల గొప్పతనాన్ని ఈ విధంగా తెలియజేస్తాడు. 'ఇక్కడ ఊరి బైట ఇప్పుడు సర్కారు బంగ్లాలు గట్టిస్తున్న. పెద్ద పెద్ద బంగ్లలు వడ్తున్నయి. వేదంత్రాల బంగ్లాలు. బంగ్లకొక్క లక్ష రూపాయల్ కర్చైపోతున్నయి. జద్దాల జిలేమాల్.. గాలివెద్తె గల గల. వాన వద్తె జల జల.. తుంగవి వాసాలు.. వరిగడి దూలాలు. వర్యాకు కప్పు, ఏపవి నిచ్చెన్లు, మీదికెల్లి వాన వడ్తా వుంటె, బంగ్లా కింది కెల్లి వాన నీళ్లు పడిపోతున్నయి. అటువంటి గట్టి బంగ్లాలు గట్టిపిస్తున్న ఇప్పుడు' అంటూ అపూర్వ, విచిత్రమైన బంగళాల నిర్మాణాన్ని వివరించి వినోదం కలిగిస్తాడు. బంగ్లా వద్ద ఇచ్చే విందు విశేషాలను ఇలా తెలుపుతాడు. 'బంగ్లా కాడ దావత్ జెయ్యనీకి బియ్యం గొండవొయిన. చెరువుల నానబోసి తూముకింద మంట బెట్టిన. పొట్టు పలావ్ జేసిన. తెడు చాయ్ జేసిపెట్టిన. చాలామందిని పిలువనంపిన. భోజనాలకు మొకం కడుక్కొని రమ్మంటే, కడుక్కోకనే వొచ్చింద్రు. వాళ్లకు ఏం కూరగాయలు వొండిపెట్న అనుకున్నావు మారాజా. అటువంటి కూరగాయలు మీరు గూడంగ ఎన్నడు రుచిచూసిండరు. అంత మంచి కూరగాయలు జేపిచ్చిన. పొవ్వాకిత్తుల పొగు సేపిచ్చిన, గాంచునూనె తాలింపేసిన. ఒక సంచి ఉప్పు బోసిన. ఒక మిరపకాయేసిన మారాజా. ఒక బస్త యాపకాయ దెచ్చిన. పచ్చిపులుసు పిసికి పెట్టినాను వాళ్లకు. పొట్ట నిండా అన్నం తినాల్నని జమ్మాకేమో ఇస్తార్లేసిన. తుమ్మాకేమో దొల్లలు గుట్టిచ్చిన. ముగ్గురి నడుమ ఒక్క మెతుకు ఇడ్సిపెట్టిన. పొట్ట నిండా తింటావున్నరు. పొట్ట మీద బట్టేసుకొని వచ్చింద్రు. బట్టెందుకంటే దిష్టి తగులకుంట మా రాజా. మిగిలిన అన్నమంతా పెంట మీద పారేస్తా ఉంటే కుక్కలుగూడంగ దింటలేవు' అంటూ కనీవినీ ఎరుగని రీతిలో భోజన పదార్థాలను వడ్డించిన, అద్భుతమైన విందును నవ్వులూరే విధంగా గబ గబా చెప్పుకొని పోతాడు. ఈ విధంగా తుపాకీ రాముని వేషం, పల్లె ప్రజలకు ఆనందాన్ని, హాస్యాన్ని అందిస్తూ, జానపద కళలలో విశిష్టమైన స్థానాన్ని సంపాదించుకున్నది.

## తల్లీకూతురి ప్రాణం తీసిన కూలర్.. కామారెడ్డి జిల్లాలో విషాదం



**ఎబిచ్మందం(జుక్కల్), మే 10:** ఉక్కపోతతో ఉపశమనం పొందడానికి ఏర్పాటు చేసుకున్న కూలర్ తల్లీకూతురి పాలిట మృత్యుపాశమైంది. నిద్రిస్తున్న సమయంలో కూలర్‌కు కాలు తగలడంతో విద్యుత్తుషాక్‌కు గురై మృతిచెందారు. ఈ ఘటన కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని పెద్ద గుల్లా తండాలో చోటుచేసుకున్నది. జుక్కల్ ఎస్సై భువనేశ్వర్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దగుల్లా తండాకు చెందిన శంకబాయి (34), ఆమె కూతురు శివాణి (14) శుక్రవారం రాత్రి కూలర్ పెట్టుకొని నిద్రించారు. కూలర్‌లో ఏదో సమస్య వచ్చి దానికి విద్యుత్తు సరఫరా కాగా.. నిద్రలో ఉన్న శివాణి ఎడమ కాలు కూలర్ నీటి తొట్టెలో పడింది. దీంతో విద్యుత్తు షాక్‌తో ఆమె కాలు పూర్తిగా కాలిపోయి అక్కడికక్కడే మృతి చెందింది. శివాణి పక్కనే నిద్రిస్తున్న తల్లి శంకబాయికి శివాణి ద్వారా విద్యుత్తు షాక్ తగిలి ఆమెకూడా మృతి చెందింది. ఇంటి బయట నిద్రించిన శంకబాయి కుమారుడు ప్రతిక్ శనివారం తెల్లవారుజామున ఇంట్లోకి వెళ్లి చూడగా తల్లీచెల్లెలు మృతిచెంది ఉండటంతో స్థానికులకు వెంటనే విషయం చెప్పాడు. తండావాసులు వెంటనే విద్యుత్తు సరఫరా నిలిపివేయించారు. శంకబాయి భర్త డ్రైవర్‌గా పని చేయడంతో ఆయన ఇతర ప్రాంతాలకు వెళ్లినట్టు స్థానికులు తెలిపారు. మరో కూతురు బంధువుల వద్దకు వెళ్లడంతో ప్రాణాపాయం తప్పిందని పేర్కొన్నారు. తల్లీకూతురు మృతితో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

## నేనూ నా తండ్రిలాగా సైనికురాలినవుతా.. పాకిస్థాన్‌పై ప్రతీకారం తీర్చుకుంటా..




పాకిస్థాన్ శనివారం కాల్పుల విరమణకు అంగీకారం తెలుపుతూనే మాటతప్పింది. ఒప్పందం కుదిరిన మూడు గంటలకే దొంగదెబ్బ కొట్టింది. ఆర్ఎస్ పుర సెక్టార్ లో భారత్‌పై డ్రోన్‌లతో దాడులకు పాల్పడింది. ఈ దాడిని భారత సైన్యం సమర్థంగా తిప్పికొట్టింది. నేనూ నా తండ్రిలాగా సైనికురాలినవుతా.. పాకిస్థాన్‌పై ప్రతీకారం తీర్చుకుంటా.. పాకిస్థాన్ శనివారం కాల్పుల విరమణకు అంగీకారం తెలుపుతూనే మాటతప్పింది. ఒప్పందం కుదిరిన మూడు గంటలకే దొంగదెబ్బ కొట్టింది. ఆర్ఎస్ పుర సెక్టార్ భారత్‌పై డ్రోన్‌లతో దాడులకు పాల్పడింది. ఈ దాడిని భారత సైన్యం సమర్థంగా తిప్పికొట్టింది. ఈ పోరాటంలో ఆర్మీకి చెందిన ఇద్దరు జవాన్‌లు, బీఎస్ఎఫ్ కు చెందిన ఒక సబ్ ఇన్‌స్పెక్టర్ తోపాటు ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన సార్జెంట్ సురేంద్ర మోగా వీరమరణం పొందారు.

# ప్రభుత్వ పథకాలు, సేవల ప్రజాస్పందనలపై మరింత దృష్టి సారిస్తాం

**లేపాక్షిలో ఘనంగా యోగ వేడుకలు నిర్వహణ**
**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**
**స్టేట్ ప్రాజెక్ట్ మానిటరింగ్ గ్రూప్,యోగాంధ్ర -2025 క్యాంపెయిన్, ప్రభుత్వ పథకాలు సేవల ప్రజా స్పందనలు వంటి వివిధ అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ వీసీ ద్వారా సమీక్షించారు**



**(కదిలించే వార్త) మే 20:** పుట్టపర్తి, మే 19: ప్రభుత్వ పథకాలు,సేవల ప్రజాస్పందనలపై మరింత దృష్టి సారిస్తామని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుండి.. స్టేట్ ప్రాజెక్ట్ మానిటరింగ్ గ్రూప్,యోగాంధ్ర -2025 క్యాంపెయిన్, ప్రభుత్వ పథకాలు, సేవలపై ప్రజా స్పందనలు,జిల్లా సబ్ ఆర్డినేట్ కోర్టులలో టాయిలెట్స్ కాంప్లెక్స్ వంటి వివిధ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించి తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పాల్గొన్నారు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ మాట్లాడుతూ... స్టేట్ ప్రాజెక్ట్ మానిటరింగ్ గ్రూప్ కింద అమలు చేస్తున్న ప్రాజెక్ట్స్ లలో ఆయా జిల్లాలకు సంబంధించిన సమస్యలను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టులకు సంబంధించి ప్రతి 15 రోజులకు ఒకసారి రివ్యూ చేయడం జరుగుతుందన్నారు..ఆయా జిల్లాలకు సంబంధించి ప్రాజెక్టు పనులలో ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వచ్చే నెల జూన్ 21వ తేదీన జరగబోయే యోగాంధ్ర 2025 క్యాంపెయిన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు యోగ ప్రోటోకాల్స్ పాటించి విజయవంతం చేయాలన్నారు.దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైజాగ్ లో జరిగే యోగా దినోత్సవంలో పాల్గొంటారని తెలిపారు. జిల్లా, మండల్, విలేజ్ స్థాయిలో యోగ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.యోగా ప్రమోషన్ అండ్ అవేర్నెస్ యాక్టివిటిస్ లో భాగంగా ఈ నెల 21 మే అన్ని జిల్లాల్లో కర్టెన్ రైజన్ కార్యక్రమం నిర్వహించి జిల్లాల్లో ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ యోగా పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్లకు సూచించారు. ప్రతి మండలం లో యోగా రిజిస్ట్రేషన్స్ ,మాస్టర్ ట్రైనర్లను, అనువైన ప్రాంతాలను గుర్తించాలన్నారు. మండల స్థాయిలో యోగ పై ర్యాలీలు,రంగోలి, కాంపిటీషన్స్ నిర్వహించాలన్నారు .జిల్లా కలెక్టర్ లు యోగాంధ్ర పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లా సబార్డినేట్ కోర్టులలో దెబ్బతిన్న మరియు కొత్త టాయిలెట్స్ కాంప్లెక్సలను పూర్తి చేయాలన్నారు.ప్రభుత్వ పథకాలు సేవలపై వచ్చే ప్రజా స్పందనలపై తేలికగా తీసుకోకుండా జిల్లా కలెక్టర్లు సమీక్ష చేసి నిరంతరం మానిటరింగ్ చేయాలన్నారు.సీఎస్ విసి లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. లేపాక్షిలో ఘనంగా యోగ డే వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. అలాగే జిల్లాలో 35 వేల ఎకరాల పరిశ్రమల స్థాపనకు భూసేకరణ కార్యక్రమం వేగవంతం చేయుచున్నామని వివరించారు, ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, డిపిఓ సమత, %ణవీనూ% ఫిర్జ్ బేగం,%ణజనూ% తిపేంద్ర నాయక్, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి, డీఈఓ కృష్ణప్ప, ఆర్టీసీ అధికారి మధుసూదన్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే నా బలం, బలగం, నా విజయం...

- కార్యకర్తల రుణం తీర్చుకోవడం నా ప్రథమ కర్తవ్యం.
- నియోజకవర్గం అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నాను..
- కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా 24 గంటలూ అందుబాటులో ఉంటా..
- పార్టీకి నమ్మకద్రోహం చేసిన వారిని ఉపేక్షించే పరిస్థితి లేదు.
- మడకశిర మినీ మహానాడులో ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు వ్యాఖ్య





మడకశిర **(కదిలించే వార్త) మే 20:** 2024 సార్వత్రిక ఎన్నికలకు 18రోజుల ముందు టీడీపీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు నాకు బీఫారం ఇచ్చి మడకశిరకు పంపితే...నన్ను తమ భుజాలపై వేసుకుని, పార్టీ అధిష్టానం నిర్ణయాన్ని గౌరవించి, నన్ను ఎమ్మెల్యేగా గెలిపించుకున్న తెలుగుదేశంపార్టీ కార్యకర్తలకు నా జన్మంతా రుణపడి ఉంటానని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు అన్నారు. మడకశిరలో సోమవారం నిర్వహించిన మినీ మహానాడు కార్యక్రమంలో ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ.... తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు నాకు యజమానులు....నేను వారి సేవకుడిని. నియోజకవర్గ అభివృద్ధి నా ధ్యేయం. నేను ఈ నియోజకవర్గానికి వచ్చిన సమయంలో మా అన్న గుండుమల తిప్పేస్వామి గారు నన్ను సొంత తమ్ముడిలా ఆదరించి, నాకంటే ఎక్కువ కష్టపడి నా విజయానికి బాటలు వేశారు. తిప్పేస్వామి అన్నను నా జీవితాంతం గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా. కార్యకర్తల సంక్షేమం నా బాధ్యత. నన్ను ఎమ్మెల్యేగా, తమ నాయకుడిగా నిలబెట్టుకున్న కార్యకర్తలకు, ప్రజలకు 24గంటలూ అందుబాటులో ఉండి వారికి ఏ సమస్య వచ్చినా నేను వారికి అండగా నిలబడతాను.



పార్టీకి విధేయత కలిగి పనిచేసిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం ఇప్పించడం నా బాధ్యత. పార్టీకి బలం కార్యకర్త. ఈ దేశంలో ఏపార్టీకి లేని విధంగా కోటి మంది కార్యకర్తలు టీడీపీలో ఉన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు అన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిజాయితీగా అర్హత ఉన్న అందరికీ అందిస్తాం, పార్టీకి ద్రోహం చేసిన వారికి తప్ప. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ సానుభూతిపరులు కూడా నాకు ఓటు వేసే విధంగా నీతి, నిజాయితీతో పనిచేస్తాను. మా నాయకుడు ఎం.ఎస్.రాజు అని ప్రతి కార్యకర్త కాలర్ ఎగరేసుకుని చెప్పగలిగే విధంగా నా పనితీరును మెరుగుపరచుకుంటాను.

2024కు ముందు...ఆ తర్వాత అనేలా మడకశిర అభివృద్ధి :

మడకశిర నియోజకవర్గాన్ని గత పాలకులు పూర్తిగా విస్మరించారు. ఎమ్మెల్యేలుగా పనిచేసి ప్రజలను, నియోజకవర్గాన్ని దోచుకున్నారే తప్ప చేసిన మేలు ఏమీ లేదు. గత 50ఏళ్లుగా మడకశిర నియోజకవర్గంలో సరైన అభివృద్ధి లేదు. కనీసం తాగునీటి సమస్యను కూడా పరిష్కరించాలని గతంలో పనిచేసిన ఏ ఎమ్మెల్యేకు, ఈ నియోజకవర్గంలో పనిచేసిన మంత్రులకు కూడా కలగలేదు. గతంలో వ్యవసాయశాఖ, రెవెన్యూశాఖలకు మంత్రులుగా ఈ నియోజకవర్గం నుండి ఎన్నికైన వారు పనిచేసినా, ఇక్కడి ప్రజలకు వారు చేసింది శూన్యం. రానున్న నాలుగేళ్లలో మడకశిర నియోజకవర్గానికి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా. దీనికోసం ఎంతైనా కష్టపడతాను. ప్రజలకు మెరుగైన, నాణ్యమైన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను నిజాయితీగా అందించి నేనేంటో నిరూపిస్తా. మడకశిరలో 2024కు ముందు....ఆ తర్వాత అనేలా చేయడం కోసం పార్టీ కార్యకర్తల సహాయ సహకారాలతో పనిచేస్తున్నాను.

50ఏళ్లుగా నెలకొన్న సమస్యలు పరిష్కారం :

మడకశిర నియోజకవర్గంలో 50ఏళ్లుగా అనేక ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు ఉన్నాయి. గతంలో పనిచేసిన ఎమ్మెల్యేలు కనీసం ఒక్క బోరు వేసి ప్రజలకు తాగునీరు ఇవ్వాలనే ఆలోచన లేదు. నేను ఎమ్మెల్యే అయిన ఈ సంవత్సరం కాలం వ్యవధిలోనే నియోజకవర్గంలో దాదాపు 150బోర్లు వేసి, ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించాను. అవసరమైతే మరిన్ని బోర్లు వేసి ప్రజల సమస్యలు తీర్చడానికి సిద్ధంగా ఉన్నాను.

మడకశిరకు పోటెత్తుతున్న పరిశ్రమలు :

మడకశిర నియోజకవర్గానికి అనేక పరిశ్రమలు క్యూ కడుతున్నాయి. నియోజకవర్గంలో అనేక పరిశ్రమలు, కంపెనీలు తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి తీవ్రంగా శ్రమిస్తున్నాను. త్వరలోనే డిఫెన్స్ రంగానికి చెందిన కంపెనీ ప్రారంభించబోతున్నాం. రానున్న కాలంలో సోలార్ ప్రాజెక్టు ఇక్కడ రాబోతోంది. దీంతో బీడుపడిన రైతుల భూముల నుండి రైతులకు మంచి ఆదాయాన్ని తీసుకొస్తున్నాం. ఇలా అనేక పరిశ్రమలను మడకశిరకు తీసుకొచ్చేందుకు నేను, మన నాయకులు శ్రమిస్తున్నాం. ముఖ్యమంత్రి చంద్రబాబుగారు కూడా మన నియోజకవర్గానికి తగిన ప్రాధాన్యతను ఇస్తున్నారు, యువమంత్రి నారా లోకేష్ గారు మనకు అవసరమైన సహాయసహకారాలు అందిస్తున్నారు. మడకశిర నియోజకవర్గానికి ఎన్నికల ముందు ఇచ్చిన ప్రత్యేక మ్యానిఫెస్టోను తప్పకుండా అమలు చేయడమే కర్తవ్యంగా పనిచేస్తున్నాను.

ట్రాన్స్ ఫార్మర్ కావాలి అని అప్లికేషన్లు ఆగే వరకు ఇస్తూనే ఉంటా.... :

మడకశిర నియోజకవర్గంలో రైతులకు ట్రాన్స్ ఫార్మర్లు కావాలి అంటూ అప్లికేషన్లు రావడం ఆగిపోయే వరకు రైతులకు అవసరమైనన్ని ట్రాన్స్ ఫార్మర్లు అందించడానికి సిద్ధంగా ఉన్నాను. రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని తక్షణమే పరిష్కరించి, వారికి అండగా నిలబడుతున్నాం. కరెంటు సమస్యలను పరిష్కరించడం కోసం ఇప్పటికే నియోజకవర్గంలో రెండు విద్యుత్ సబ్ స్టేషన్లు ప్రారంభించాం, మరో మూడు సబ్ స్టేషన్లకు భూమిపూజ చేశాం. త్వరలోనే అవి కూడా పూర్తవుతాయి, మడకశిర ప్రజలకు కరెంటు కష్టాలు పోతాయి. రానున్న కాలంలో మరిన్ని అవసరమైన సబ్ స్టేషన్లు తెస్తాం, సోలార్ ప్రాజెక్టులకు కూడా కరెంటు సమస్యలు లేకుండా అవసరమైన మేరకు చర్యలు తీసుకుంటాం.

వైసీపీ విషపుత్రిక సాక్షి విష ప్రచారం :

మడకశిర నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. వాటిని ఆధారంగా చేసుకుని వైసీపీ విషపుత్రిక సాక్షి తప్పుడు కథనాలను రాస్తోంది. గత పాలకుల మాదిరి మేం ప్రజలను లంచాల కోసం, కమీషన్ల కోసం పీడించడం లేదనే విషయాన్ని సాక్షి మీడియా తెలుసుకోవాలి. నీతి, నిజాయితీతో ప్రజలకు సేవలు అందిస్తున్నాం. గత పాలకులు పేదవారికి ఇచ్చే సీఎంఆర్ఎఫ్ చెక్కులలో కూడా కక్కుర్తిపడిన విషయాలను సాక్షి పత్రికలో రాసే దమ్ముందా? కానీ మేం వైసీపీ పాలకుల మాదిరి కక్కుర్తి పనులు చేయడం లేదు. ప్రజలకు జవాబుదారీగా వ్యవహరిస్తున్నాం. సాక్షి పత్రిక ఎన్ని తప్పుడు వార్తలు రాసినా....మేం ఎక్కడా నీతి, నిజాయితీని తప్పకుండా ప్రజలు మెచ్చేలా, ప్రజలకు నచ్చేలా పరిపాలన, అభివృద్ధి, సంక్షేమం అందిస్తాం.

పార్టీకి వెన్నుపోటు పొడిచిన వారు తప్పించుకోలేరు :

తెలుగుదేశంపార్టీ కార్యకర్తలం అని చెప్పుకుంటూనే పార్టీకి వెన్నుపోటు పొడిచిన దుర్మార్గులను ఏమాత్రం ఉపేక్షించే పరిస్థితి లేదు. పార్టీ సిద్ధాంతాలు, నిర్ణయాలను గౌరవించి, వాటికి కట్టుబడి పనిచేసేవారి



కోసం వారికి ఏ సమస్య వచ్చినా నేను వారికి అండగా నిలబడతాను. పార్టీకి ద్రోహం చేసిన వారిని పార్టీ పెద్దల ముందు, పార్టీ కార్యకర్తల ముందు దోషులుగా నిలబెట్టి తీరుతాం. పార్టీ అంటే అందరికీ అమ్మలాంటిది. అలాంటి అమ్మకే ద్రోహం చేస్తే ఎలాంటి వారైనా, ఎంతటివారినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదు అని హెచ్చరిస్తున్నాం అని ఎం.ఎస్.రాజు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంటు సభ్యులు బీకే పార్థసారథి గారు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిగారు, పార్టీ రాష్ట్రకార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి గారు, పార్టీ నాయకులు, నియోజకవర్గానికి చెందిన మండలాల కన్వీనర్లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, కౌన్సిలర్లు, కెఎస్ఎస్ కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, బూత్ ఇన్చార్జులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కదులుతున్న కారులో బాలికపై అత్యాచారం



స్నేహితురాలిని తోసేయడంతో మృతి కదులుతున్న కారులో బాలికపై సామూహిక అత్యాచారం జరిగింది. ఆమె స్నేహితురాలిని కారు నుంచి తోసివేయడంతో మరణించింది. బాధితురాలి ఫిర్యాదుతో స్పందించిన పోలీసులు ఆ కారును అడ్డుకున్నారు. కాల్పులు జరిపి నిందితులను అరెస్ట్ చేశారు. కదులుతున్న కారులో బాలికపై అత్యాచారం.. స్నేహితురాలిని తోసేయడంతో మృతి లక్నో: కదులుతున్న కారులో బాలికపై సామూహిక అత్యాచారం జరిగింది. ఆమె స్నేహితురాలిని కారు నుంచి తోసివేయడంతో మరణించింది. బాధితురాలి ఫిర్యాదుతో స్పందించిన పోలీసులు ఆ కారును అడ్డుకున్నారు. కాల్పులు జరిపి నిందితులను అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మే 6న సాయంత్రం వేళ నోయిడాకు చెందిన ఇద్దరు యువతులను ముగ్గురు వ్యక్తులు కారులో ఎక్కించుకున్నారు. ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి లక్నోకు కారులో బయలుదేరారు. కాగా, ఆ వ్యక్తులు మార్గమధ్యలో మద్యం కొనుగోలు చేసి కారులో సేవించారు. కదులుతున్న కారులో యువతుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారు. ఒక యువతి ప్రతిఘటించడంతో కదుతులున్న కారు నుంచి బయటకు తోసేశారు. దీంతో మీరట్ జిల్లాలోని ప్రాంతంలో రోడ్డుపై పడి తీవ్రంగా గాయపడిన ఆమె చికిత్స పొందుతూ మరణించింది. మరోవైపు కదులుతున్న కారులో మరో యువతిపై ముగ్గురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డాడు. ఖుర్జా ప్రాంతంలో ఆమె తప్పించుకుని పోలీసులకు సమాచారం ఇచ్చింది. పోలీసులు వెంటనే స్పందించారు. అలీగఢ్-బులంద్‌షహర్ హైవేపై కారును అడ్డుకున్నారు. అందులో ఉన్న వ్యక్తులు కాల్పులకు ప్రయత్నించగా పోలీసులు ప్రతికాల్పులు జరిపారు. కాగా, ఎన్‌కౌంటర్‌లో కాళ్లకు గాయమైన నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. నోయిడాకు చెందిన సందీప్, అమిత్, ఘజియాబాద్‌కు చెందిన గౌరవ్‌గా వారిని గుర్తించారు. రెండు పిస్టళ్లు, లైవ్, ఖాళీ కార్ట్రిడ్జ్‌లతో పాటు కారును స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# కంటి చూపుతోనే అంపైర్ కి వార్నింగ్ ఇచ్చిన కుల్దీప్!



ఐపీఎల్ 2025లో ఢిల్లీ క్యాపిటల్స్ గుజరాత్ టైటాన్స్ మధ్య జరిగిన అత్యంత ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో, కుల్దీప్ యాదవ్ ఓ వివాదాస్పద డీఆర్ఎస్ నిర్ణయంపై తన సహనాన్ని కోల్పోయిన సంఘటన హైలైట్‌గా నిలిచింది. అరుణ్ జైట్లీ స్టేడియంలో మే 18న జరిగిన ఈ మ్యాచ్‌లో, గుజరాత్ బ్యాట్స్‌మన్ సాయి సుదర్శన్‌పై కుల్దీప్ గూగ్లీ బౌలింగ్ చేశాడు. ఎనిమిదో ఓవర్ తొలి బంతిలో బంతి ప్యాడ్‌లను తాకడంతో ఢిల్లీ ఆటగాళ్లు బిగ్గరగా ఎల్బీడబ్ల్యూకు అప్పీల్ చేయగా, ఆన్-ఫీల్డ్ అంపైర్ సమ్మతించలేదు. దీనికి ముందు రెండు బంతులకే ఢిల్లీ ఇప్పటికే ఒక రివ్యూను కోల్పోవడంతో కెప్టెన్ అక్షర్ పటేల్ స్వల్ప సంశయంతో అయినా, కుల్దీప్ విజ్ఞప్తి మేరకు మరోసారి రివ్యూ తీసుకోవాలని నిర్ణయించాడు. అయితే, రీప్లేలో బంతి లెగ్ స్టంప్‌ను తాకినట్లు కనిపించినా, అది అంపైర్ కాల్ పరిధిలోకి వచ్చిందని బాల్ ట్రాకింగ్ సూచించింది. దీంతో అంపైర్ నిర్ణయం అమలులో ఉండగా, కుల్దీప్ తీవ్రమైన అసంతృప్తిని వ్యక్తం చేశాడు. ఆయన ప్రత్యక్షంగా అంపైర్‌ను ఎదిరించడమే కాకుండా, తన భావోద్వేగాలను నిరోధించుకోలేకపోయాడు. దీనిపై అక్షర్ పటేల్ కుల్దీప్‌ను శాంతపరచాల్సి వచ్చింది, కాగా ఫాఫ్ డు ప్లెసిస్ కూడా పరిస్థితిని సమీక్షించేందుకు అక్కడికి వచ్చాడు. ఈ చర్యల వల్ల కుల్దీప్ యాదవ్ ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినట్లు తేలితే,



అతనిపై శిక్ష విధించే అవకాశాలు ఉన్నాయి. ఈ సంఘటనలో ప్రధానంగా పిచ్ ఫ్లాట్‌గా ఉండటంతో వికెట్లు తీయడం కష్టమైన పరిస్థితిలో, అలాంటి బిగ్ వికెట్ ఒకటిని కోల్పోవడం కుల్దీప్‌కు ఆవేశానికి దారితీసింది. ఇదే సమయంలో గుజరాత్ ఓపెనర్లు శుభ్‌మాన్ గిల్-సాయి సుదర్శన్ గట్టి భాగస్వామ్యంతో మ్యాచ్‌ను పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నారు. రాహుల్ అజేయంగా 112 పరుగులు చేసి ఢిల్లీ స్కోరును 199/3కి చేర్చినప్పటికీ, గుజరాత్ ఛేజింగ్‌ను చెమట పట్టకుండా పూర్తిచేసింది. సుదర్శన్ 61 బంతుల్లో 108 పరుగులు (12 ఫోర్లు, 4 సిక్సర్లు)తో నాటౌట్‌గా నిలవగా, గిల్ 53 బంతుల్లో 93 పరుగులు (3 ఫోర్లు, 7 సిక్సర్లు)తో అజేయంగా నిలిచి గుజరాత్ టైటాన్స్‌కు 10 వికెట్ల విజయాన్ని అందించారు. ఈ విజయం ద్వారా తమ ప్లేఆఫ్ స్థానం ఖాయం చేసుకుంది. దీనితో పాటు , పంజాబ్ కింగ్స్ కూడా తమ అవకాశాలను బలోపేతం చేసుకున్నాయి. అవసరమైన దశలో వికెట్ తీయలేకపోయిన ఢిల్లీ క్యాపిటల్స్, ఈ ఓటమితో తీవ్ర ఒత్తిడికి లోనైంది. ఇప్పుడు వారు మిగిలిన రెండు మ్యాచ్‌లను తప్పనిసరిగా గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక ముంబై ఇండియన్స్, లక్నో సూపర్ జెయింట్స్ వంటి జట్లు కూడా చివరి ప్లేఆఫ్ స్థానం కోసం పోటీ పడుతున్నాయి.

## ప్లే ఆఫ్స్ కింగ్ 'అయ్యర్'..

# ఐపీఎల్ చరిత్రలో తొలి కెప్టెన్‌గా రికార్డు..!









ఐపీఎల్‌లో అత్యుత్తమ ఆటతోనే కాదు కెప్టెన్సీతోనూ రికార్డు బద్దలు కొడుతున్నాడు శ్రేయాస్ అయ్యర్ నిరుడు కోల్‌కతా రైడర్స్ ను ఛాంపియన్‌గా నిలిపిన అయ్యర్.. ఈసారి పంజాబ్ కింగ్స్ ను టైటిల్‌కు మరింత చేరువ చేశాడు. అతడి సారథ్యంలో అదరగొడుతున్న పంజాబ్ ప్లే ఆఫ్స్‌కు దూసుకెళ్లింది. దాంతో, ఐపీఎల్ చరిత్రలోనే మూడు జట్లను ప్లే ఆఫ్స తీసుకెళ్లిన తొలి కెప్టెన్‌గా శ్రేయాస్ రికార్డు సృష్టించాడు. సారథిగా అతడు నాలుగు సీజన్లలో ప్లే ఆఫ్స్ ఆడనున్న సారథి కూడా అతడే కావడం విశేషం. పొట్టి ఫార్మాట్‌లో పరుగుల వరద పారిస్తున్న అయ్యర్.. ఐపీఎల్ కెప్టెన్‌గానూ విజయవంతం అయ్యాడు. 2019లో ఢిల్లీ క్యాపిటల్స్ సారథిగా వ్యవహరించిన అతడు జట్టును ప్లే ఆఫ్స్ చేర్చాడు. ఆ తర్వాత సీజన్‌లోనూ తన నాయకత్వ పటిమతో ఆకట్టుకున్న అయ్యర్ ఢిల్లీని ప్లే ఆఫ్స్ తీసుకెళ్లాడు. 17వ సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ పగ్గాలు అందుకున్న అయ్యర్.. తన మార్క్ కెప్టెన్సీతో జట్టును గెలుపు తోవలో నడిపాడు. లీగ్ దశలో అన్ని జట్లకు షాకిస్తూ కోల్‌కతా ప్లే ఆఫ్స్‌కు



దూసుకెళ్లింది. నాకౌట్ పోరులోనూ అదే జోరు చూపించిన అయ్యర్ బృందం మూడోసారి ఐపీఎల్ ట్రోఫీని కైవసం చేసుకుంది. అయితే.. కోల్‌కతా టైటిల్ క్రెడిట్ అంతా మెంటార్ గౌతం గంభీర్ కు వెళ్లడంతో చిన్నబుచ్చుకున్న అయ్యర్.. జట్టుతో కొనసాగేందుకు అభ్యంతరం తెలిపి మెగా వేలానికి వచ్చాడు. యూఏఈలో జరిగిన ఆక్షన్‌లో ఈ యంగ్‌స్టర్ అందరూ ఊహించినట్టే రికార్డు ధర పలికాడు. నాయకుడిగా అతడి అనుభవం తమ జట్టుకు పనికొస్తుందనుకున్న పంజాబ్ రూ.26.75 కోట్లు చెల్లించి మరీ అయ్యర్‌ను దక్కించుకుంది.

కెప్టెన్ ఇన్నింగ్స్‌లతో..

ఐపీఎల్ ఆరంభం నుంచి టైటిల్ కోసం నిరీక్షిస్తున్న పంజాబ్ కింగ్స్ 2014లో ఫైనల్ ఆడింది. అయితే.. భారీ ఛేదనలో కోల్‌కతా నైట్ రైడర్స్ 3 వికెట్ల తేడాతో గెలుపొంది రెండోసారి ఛాంపియన్ అయింది. అప్పట్నుంచీ లీగ్ దశలోనే వెనుదిరుగుతున్న పంజాబ్ రాత మార్చేందుకు సిద్ధమయ్యారు అయ్యర్, కోచ్ రికీ పాంటింగ్ ఈ ఇద్దరి ఆధ్వర్యంలో పంజాబ్ సమిష్టిగా రాణిస్తూ ప్లే ఆఫ్స రేసులో నిలిచింది. అయ్యర్ సైతం కెప్టెన్ ఇన్నింగ్స్‌లతో అలరిస్తూ జట్టులో ఆత్మవిశ్వాసాన్ని నింపాడు. 12 మ్యాచుల్లో 174.69 స్ట్రయిక్ రేటుతో 435 రన్స్ కొట్టాడు. మే 18న రాజస్థాన్ రాయల్స్‌పై 10 పరుగుల విజయంతో పంజాబ్ ప్లే ఆఫ్స్‌కు చేరువైంది. అయితే.. ఆదివారం డబుల్ హెడర్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌పై గుజరాత్ టైటాన్స్ 10 వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. ఒకే దెబ్బకు మూడు పిట్టలు అన్నట్టు గిల్ బృంద, అయ్యర్ సేనతో పాటు ఆర్సీబీ కూడా ప్లే ఆఫ్స్‌లో అడుగుపెట్టింది. లీగ్ దశ చివరి రెండు మ్యాచుల్లో పంజాబ్ మే 24న ఢిల్లీతో, మే 26న ముంబై ఇండియన్స్‌తో తలపడనుంది.


# ఆ రికార్డ్ సాధించిన తొలి కెప్టెన్? శ్రేయస్! టైటిల్ లక్ష్యంగా పరుగులు!

### దశాబ్ద కాలంగా నిరీక్షణ -ప్లేఆఫ్స్?కు పంజాబ్

2025 : పంజాబ్? కింగ్స్ కెప్టెన్? శ్రేయస్ అయ్యర్? అరుదైన ఘనతను సాధించాడు. 3 ఫ్రాంచైజీలను ఐపీఎల్? ప్లేఆఫ్‌కు తీసుకెళ్లిన మొదటి కెప్టెన్‌గా శ్రేయస్ నిలిచాడు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ విజయం సాధించి ప్లే ఆఫ్స్?కు చేరుకుంది. దాదాపు దశాబ్దకాలం తర్వాత పంజాబ్ కింగ్స్ ప్లే ఆఫ్స్?లో ఆడనుంది. పంజాబ్ చివరిసారిగా 2014లో ప్లేఆఫ్‌కు చేరి ఫైనల్‌లో తలపడింది. అయితే, టైటిల్ మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ చేతిలో ఓడిపోయింది.

### మొదటి కెప్టెన్‌గా శ్రేయస్

పంజాబ్ కింగ్స్?కు మొదటిసారి నాయకత్వం వహిస్తున్న శ్రేయస్ అయ్యర్ జట్టును ప్లేఆఫ్స్?కు తీసుకెళ్లాడు. గతేడాది కేకేఆర్ తరఫున టైటిల్ గెలుచుకున్నాడు. 2020 సీజన్‌లో ముంబయి ఇండియన్స్?తో జరిగిన ఫైనల్‌తో సహా రెండు సందర్భాల్లో దిల్లీ క్యాపిటల్స్‌ను ప్లేఆఫ్‌కు తీసుకెళ్లాడు.



### రికీ పాంటింగ్ చొరవతో

ఈ ఏడాది మెగా వేలానికి ముందే శ్రేయస్ కేకేఆర్?ను విడిచిపెట్టాడు. గత సీజన్?లో కోల్?కతాకు టైటిల్‌కు వచ్చినప్పటికీ, తనకు తగిన క్రెడిట్ లభించలేదని శ్రేయస్ అన్నాడు. ఈ కారణం వల్ల ఐపీఎల్? 2025 మెగా వేలంలోకి ప్రవేశించాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. వేలానికి ముందు పంజాబ్ కింగ్స్?కు ఆస్ట్రేలియా బ్యాటర్ రికీ పాంటింగ్‌ను ప్రధాన కోచ్‌గా నియమించింది. ఇదివరకే దిల్లీ కేపిటల్స్ తరపున వీరి మధ్య భాగస్వామ్య ఉండడం వల్ల అయ్యర్‌ను కెప్టెన్‌గా తీసుకోవడానికి రికీ పాంటింగ్ ఆసక్తి చూపించాడు.

### రెండో అత్యంత ఖరీదైన ఆటగాడిగా

ఐపీఎల్ 2025 మెగా వేలంలో పంజాబ్ కింగ్స్ రూ. 26.75 కోట్లకు శ్రేయస్‌ను కొనుగోలు చేసింది. దీంతో చరిత్రలో రెండో అత్యంత ఖరీదైన ఆటగాడిగా శ్రేయస్ నిలిచాడు. ఈ సీజన్‌లోని ఇతర ఖరీదైన ఆటగాళ్ల కాకుండా, అయ్యర్ కెప్టెన్‌గా, బ్యాటర్?గా అంచనాలకు మించి రాణిస్తున్నాడు. ఇప్పటివరకూ ఆడిన 12 మ్యాచ్‌ల్లో శ్రేయస్ 48.33 సగటుతో 435 పరుగులు చేశాడు. ఈ సీజన్?లో 174.70 స్ట్రైక్ రేట్‌తో 4 హాఫ్ సెంచరీలు చేసి నిలకడగా రాణిస్తున్నాడు. లఖనవూ సూపర్ జెయింట్స్ బ్యాట్స్‌మన్ నికోలస్ పూరన్ (34) తర్వాత ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక సిక్స్‌లు

## యువీ నుంచి గౌతీ వరకు

# ఈ స్టార్లకు 'నో ఫేర్?వెల్'

### అనూహ్య నిర్ణయాలతో ఫ్యాన్స్‌కి షాక్- తాజాగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ!









టీమ్‌ఇండియా స్టార్ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇటీవల టెస్ట్ క్రికెట్‌కి రిటైర్మెంట్ ప్రకటించి అందరికీ షాక్ ఇచ్చారు. ఈ ఇద్దరు లెజెండ్స్ కనీసం ఒక ఫేర్‌వెల్ మ్యాచ్ ఆడి తప్పుకుని ఉంటే బావుండేదని ఫ్యాన్స్ భావిస్తున్నారు. అయితే వీళ్లిద్దరూ వన్డే క్రికెట్‌లో కొనసాగనున్నట్లు చెప్పడం అభిమానులకు కాస్త ఊరట కలిగించే విషయం. దీంతో రోహిత్, విరాట్?ను మళ్లీ టీమ్?ఇండియా జెర్సీలో చూడవచ్చు. అయితే ఈ అవకాశం కూడా లేకుండా గతంలో కొందరు టీమ్‌ఇండియా ఆటగాళ్లు అంతర్జాతీయ క్రికెట్?కు రిటైర్మెంట్ ప్రకటించారు. ఆయా సిరీస్?ల్లో మధ్యలో తప్పుకున్న వాళ్లు కొందరైతే, జట్టులో చోటు కోల్పోయి వీడ్కోలు పలికిన వాళ్లు మరికొందరు. దీంతో వాళ్లకు ఫేర్?వెల్ మ్యాచ్? అనేది లేకుండా పోయింది. అలా ఫేర్‌వెల్ మ్యాచ్ ఆడకుండా కొందరు భారత స్టార్ క్రికెటర్లు రిటైర్మెంట్ తీసుకున్నారు. వాళ్లెవరో ఇప్పుడు చూద్దాం. రవిచంద్రన్ అశ్విన్ : 2024 బోర్డర్-గావస్కర్ ట్రోఫీ మధ్యలో అశ్విన్ రిటైర్మెంట్ తీసుకున్నాడు. ఆస్ట్రేలియా గబ్బాలో మూడో టెస్టు డ్రాగా ముగిసిన తర్వాత అశ్విన్ తన నిర్ణయం ప్రకటించాడు. అశ్విన్ చివరి వన్డే 2023 అక్టోబరులో చివరి టీ20 2022 నవంబరులో ఆడాడు. శిఖర్ ధావన్ : శిఖర్ ధావన్ 2024 ఆగస్టు 24న వీడ్కోలు మ్యాచ్ ఆడకుండానే రిటైర్మెంట్ ప్రకటించాడు. వన్డేల్లో అద్భుతంగా రాణించిన ధావన్, మూడు ఐసీసీ టోర్నమెంట్లలో అత్యధిక స్కోరర్‌గా నిలిచాడు. చివరి వన్డే 2022లో, చివరి టెస్ట్ 2018లో ఆడాడు. అధికారిక వీడ్కోలు లేకుండానే అంతర్జాతయ క్రికెట్‌కి దూరమయ్యాడు.





### శిఖర్ ధావన్

ఎంఎస్ ధోనీ : లెజెండరీ కెప్టెన్‌గా గుర్తింపు పొందిన ధోనీ 2020 ఆగస్టు 15న కరోనా లాక్‌డౌన్ సమయంలో రిటైర్మెంట్ తీసుకుని అందరినీ ఆశ్చర్యపరిచాడు. చివరి అంతర్జాతీయ మ్యాచ్ 2019 జులైలో ఆడాడు. ధోనీ వీడ్కోలు మ్యాచ్ ఆడే అవకాశం ఉంది. కానీ, నిశ్శబ్దంగా తప్పుకున్నాడు. ప్రస్తుతం ఐపీఎల్లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడుతున్నప్పటికీ అంతర్జాతీయ కెరీర్ వీడ్కోలు మ్యాచ్ లేకుండా ముగిసింది.



### ఎమ్?ఎస్ ధోనీ

హర్భజన్ సింగ్ : మాజీ ఆఫ్ స్పిన్నర్ హర్భజన్ సింగ్ కూడా వీడ్కోలు మ్యాచ్ లేకుండానే రిటైర్ అయ్యాడు. 2011 తర్వాత చాలా తక్కువసార్లు భారత్ తరఫున ఆడే అవకాశం వచ్చింది. అయితే 2021లో రిటైర్మెంట్ ప్రకటించాడు. చివరి టెస్ట్ మ్యాచ్ 2015లో ఆడాడు. 2016 టీ20 ప్రపంచ కప్పు జట్టులో భాగమైనప్పటికీ ఆడలేదు. హర్భజన్ 2011 ప్రపంచ కప్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. చివరికి సరైన వీడ్కోలు లేకుండానే నిష్క్రమించాడు. యువరాజ్ సింగ్ : టీమ్‌ఇండియా 2011 ప్రపంచ కప్ హీరో యువరాజ్ సింగ్ 2019 జూన్‌లో అంతర్జాతీయ క్రికెట్ నుంచి తప్పుకున్నాడు. అతడు 2017లో జట్టులోకి తిరిగి వచ్చాడు. కానీ, యో-యో టెస్టులో విఫలమైన తర్వాత శాశ్వతంగా టీమ్‌కి దూరమయ్యాడు. వీడ్కోలు మ్యాచ్ ఆఫర్ చేసినప్పటికీ యువరాజ్ నిరాకరించాడు.

### యువరాజ్ సింగ్

వీరేంద్ర సెహ్వాగ్ : డేరింగ్ బ్యాటింగ్‌కు పేరుగాంచిన వీరేంద్ర సెహ్వాగ్ 2013లో అన్ని ఫార్మాట్లలో చోటు కోల్పోయాడు 2015లో వీడ్కోలు మ్యాచ్ లేకుండానే రిటైర్ అయ్యాడు. తిరిగి దేశవాళీ క్రికెట్ ఆడినప్పటికీ భారత జట్టులోకి రాలేకపోయాడు.

### వీరేంద్ర సెహ్వాగ్

జహీర్ ఖాన్ : భారత పేస్ బౌలర్ జహీర్ ఖాన్ కూడా వీడ్కోలు మ్యాచ్ ఆడలేదు. 2011 ప్రపంచ కప్ తర్వాత టీమ్‌లో చోటు కోల్పోయాడు. తర్వాత అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడటం తగ్గింది. చివరికి 2015లో రిటైర్ అయ్యాడు. 2011 ప్రపంచ కప్‌లో అత్యధిక వికెట్లు తీశాడు. జహీర్ కోచింగ్, కామెంటేటర్‌గా వెళ్లే ముందు 2017 వరకు ఐపీఎల్‌లో కొనసాగాడు. గౌతమ్ గంభీర్ : 2007 టీ20 ప్రపంచ కప్, 2011 వన్డే వరల్డ్?కప్ గెలుపులో కీలక పాత్ర పోషించిన గౌతమ్ గంభీర్ వీడ్కోలు మ్యాచ్ లేకుండానే రిటైర్ అయ్యాడు. అతడి చివరి టెస్ట్ 2016లో జరిగింది. 2018లో అన్ని ఫార్మాట్ల నుంచి రిటైర్ అయ్యాడు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710